


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 1 జూన్ 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 219
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ షష్ఠి రా.12.12, ఆశ్లేష రా.1.51 వర్జ్యం మ.2.31 నుంచి 4.09 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.43 నుంచి 5.35 వరకు

## దేశ భద్రతకు కవచంగా
# నారీశక్తి

● ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నం ● ఇకపై తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇస్తామని పాకిస్థాన్‌కు హెచ్చరిక ● మహిళల నేతృత్వంలోనే ఈ ప్రభుత్వం దార్శనికతతో అభివృద్ధి ● వారణాసి నగరంలోనే సేవ చేసే అవకాశం లభించడం నాకు దక్కిన గౌరవం ● మరోసారి మహిళా శక్తికి సెల్యూట్ చేస్తున్నా ● వర్చువల్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రాంభించిన ప్రధాని ● మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో ప్రసంగించిన మోడీ


6లో

*పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్కు హెచ్చరిక చేశారు.*

## పాక్ నోట చర్చలు
## అవన్నీ బూటకమే


6లో

**కేంద్ర మాజీ మంత్రి ఎంజే అక్బర్**

విదేశాంగశాఖ మాజీ సహాయ మంత్రి ఎంజే అక్బర్ పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాక్ను సర్పంతో పోల్చిన ఆయన.. అబద్ధాలతో కాలం గడిపే, కపటనీతి కలిగిన దేశంతో చర్చలు జరపడం కష్టమేనన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపవచ్చుకదా? అంటూ కొందరు చేస్తున్న వాదనకు బదులిస్తూ.. దానికి వెనక లాజిక్ ఏంటని ప్రశ్నించారు.

## దేశంలో కొవిడ్ కేసులు
## 3 వేలు పైమాటే



● ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడి ● తొలి స్థానంలో కేరళ, రెండో స్థానంలో మహా రాష్ట్ర ● ఏపీలోనూ విస్తరిస్తున్న కోవిడ్ ● ఆందోళనలో ప్రజలు - గణాంకాలపై అనుమానాలు

వివరాలు-6లో

## ఫలించిన భారత్ దౌత్యం

**పాక్ గురించి నిజాలు తెలుసుకున్న కొలంబియా**

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమం లోనే తమ సంతాప ప్రకటనను కొలంబియా వెనక్కి తీసుకుంది.


6లో

## మాది పేదల కోసం
# పనిచేసే ప్రభుత్వం

● ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే ● 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తున్నాం ● జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం ● నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం ● ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామిక వేత్తలకు భరోసా ఇచ్చా ● గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు : సీఎం బాబు

*అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు.*




2లో

## 100 డ్రోన్లపై ఉక్రెయిన్‌పై రష్యా దాడి


6లో

● ఎదురు దాడులకు దిగిన కీవ్ ● శాంతి ఒప్పంద చర్చలకు సన్నద్ధం అవుతున్న ఇరుదేశాలు ● అయినాఆగని పరస్పర దాడులు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అనకాపల్లి జిల్లాలో
# 'టాయ్స్ పార్కు' ఏర్పాటు

● బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితులకు పరిహారంపై జిల్లా కలెక్టర్‌తో సమీక్ష ● కూటమి ప్రభుత్వ పాలనలో జోడెడ్లలా సంక్షేమం, అభివృద్ధి ● ఉద్దండపురంలో ఇంటింటికెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన హోంమంత్రి ● పాయకరావుపేట ప్రజల రుణం తీర్చుకుంటా ● పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలతో మమేకమైన హోంమంత్రి

*అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేస్తోన్న బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా అన్ని సదుపాయాలతో లే అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో సహా ఏపీఐఐసి, రెవెన్యూ అధికారులు, నిర్వాసిత గ్రామాలైన డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాల సర్పంచ్ లు, నాయకులతో హోంమంత్రి అనిత ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.*


3లో

## మంజూరైన పింఛన్లు అందజేసిన
# మంత్రి పారథి

● ఉదయం 8 గంటలకే ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాతగా పలకరిస్తూ యోగ క్షామాలు తెలుసుకొంటూ పింఛన్ల పంపిణీ ● ఆగిరపల్లి మండలంలో 9425 మందికి గాను, సుమారు, రూ,4,12,9,950,కోట్ల పింఛన్లు పంపిణీ



వివరాలు-2లో

## రేషన్ కోసం
# పడిగాపులకు చెక్

● ఇకపై 15 రోజులపాటు రేషన్ పంపిణీ ● చౌకధరల దుకాణాల ద్వారా రెండుపూటలా పంపిణీ ● ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్


2లో

*చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నా మని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.*

## అంతా ఇంతే!




రాజకీయ పార్టీలో కోవర్టులున్నట్టు బ్యాంకుల్లోనూ దొంగలున్నారేమో సార్

## పేద ప్రజల కళ్లలో సంతోషమే
# ప్రభుత్వ లక్ష్యం

● ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో సామాజిక భద్రత ● నిడదవోలు పట్టణంలోని 4,8 వార్డుల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ ● ప్రభుత్వ పనితీరు విషయంలో ప్రజల సంతృప్త స్థాయి పెరిగిందని స్పష్టం చేసిన మంత్రి కందుల


2లో

*కూటమి ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో నిరుపేదలకు భరోసా అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. 4,8 వ వార్డుల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.*

## భారత యుద్ధ విమానాలకు
# నష్టం వాస్తవమే


6లో

● పాక్‌తో సైనిక ఘర్షణలో మన యుద్ధ విమానాలను కోల్పోయామని పరోక్షంగా ఒప్పుకున్న జనరల్ చౌహాన్ ● బ్లూమ్ బర్గ్ ఇంటర్వ్యూలో జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యలు ● ఆరు విమానాలు కూల్చామన్న పాక్ వాదన అబద్ధమని వెల్లడి

## డీఎస్సీ షెడ్యూల్
# విడుదల



2లో

● జూన్ 6 నుంచి 30 వరకు పరీక్షలు ● అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు

ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ విడుదల అయ్యింది. జూన్ 6 నుంచి 30 వరకు జరుగనున్నాయి. మొత్తం 3.35 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 పరీక్షల షెడ్యూల్ అధికారికంగా విడుదలైంది.

## ఏపీ బాస్‌గా
# హరీష్ గుప్తా


2లో

**పూర్తిస్థాయి డీజీపీగా పదవీ బాధ్యతలు స్వీకరణ**

డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా. నేడు మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ దళాధిపతిగా పదవీ భాధ్యతలు స్వీకరించారు.



## సామాజిక భద్రత పింఛన్లు పంపిణీలో ఏపీ నంబరు వన్ : మంత్రి టీజీ భరత్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్‌లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా ? లేదా ? అని లబ్ధిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. బి.నాగమ్మ, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యు.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.డ్యాని, వి.రామకృష్ణలకు దివ్యాంగుల పింఛన్ల అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతినెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు అయితే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇస్తోంది ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు భరోసా ఇస్తూ నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తొలి దశలో రూ.1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు.

# మాది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం

**● ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే ● 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తున్నాం ● జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభం ● నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు నింపుతాం ● ఏపీలో సీబీఎన్ ఉన్నాడు...పెట్టుబడులతో రమ్మని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చా ● ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 వరకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ ● దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దే అందజేత ● రేషన్ వద్దనుకున్న వారికి నగదు చెల్లింపు ● గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు : సీఎం బాబు**



అమాలాపురం మేజర్ న్యూస్ : అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పింఛన్లతో పేదల కళ్లలో ఆనందం పేదల కోసం పనిచేసే ప్రభుత్వం. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా 64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛన్ని రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమెన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. ఏడాదిలో 100 రోజులు కష్టపడితే రూ. 30 వేలు వస్తాయి. నేను నెలకు రూ. 4 వేలు లెక్కన 12 నెలల్లో రూ. 48 వేలు ఇస్తున్నాను. వారికొచ్చే ఆదాయం కంటే నేనిచ్చే పింఛనే ఎక్కువ.

**దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ**

జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు సుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారు.

**అండగా ఉండి ఆదుకుంటాం**

కోనసీమలో వరి ఎక్కువ పండటంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా రైస్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. డయాబెటీస్ వల్ల పోలిశెట్టి దుర్గాప్రసాద్ కాలు కోల్పోయాడు. అతనికి పింఛను మంజూరు చేస్తున్నాను. బీటెక్ చదివిన అతని కుమార్తె సత్య అనితకు ప్రభుత్వం తరవున రూ. లక్షా 50 వేలు , ఉద్యోగం ఇస్తాము. అలాగే బీఎస్సీ కంప్యూటర్స్ చేసిన సాయి లక్ష్మీ చంద్రకు కూడా ఉద్యోగం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రంలో 5 లక్షలమంది వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. దీనిపై మరింత శ్రద్ధ పెడతాము.

**నాలుగు నెలలకు ఒకసారి గ్యాస్ డబ్బులు**

ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్స్యకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం.

**వెనకబడిన వర్గాలకు ఆర్థిక చేయూత**

వెనకబడిన వర్గాల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం. మొన్నటి బడ్జెట్ లో బీసీలకు రూ.47,456 వేల కోట్లు వీరి అభివృద్ధికి కేటాయించాము. అధికారంలోకి రాగానే ధాన్యం రైతులకు రూ.1,670 కోట్లు విడుదల చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్లు బకాయిలు పెట్టి పోయారు. ఆ డబ్బులు ఇచ్చి ఫైనాన్స్ కమిషన్ డబ్బులు తెచ్చాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒక్క రోజులోనే అన్ని పంచాయతీల్లో పనులు ప్రారంభించారు. పల్లె పండుగ కింద రూ.4,500 కోట్లు వెచ్చించి 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్నాం. వాట్సాప్ సేవలకు శ్రీకారం చుట్టాం. నరేగా పనులు పూర్తి చేసి గ్రామాల్లో వెలుగులు తెస్తున్నాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 94 పథకాలకు కేంద్రం ఇచ్చిన డబ్బులు దారి మళ్లించి రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్ లో పెట్టే పరిస్థితి తెచ్చారు. వీళ్లు దుర్వినియోగం చేసిన డబ్బులు తిరిగి చెల్లించి కేంద్ర పథకాలు పునరుద్ధరించాం. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ రూఫ్ టాప్ పథకం కింద 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ యూనిట్లు ఇవ్వాలనుకుంటున్నాం. అనుమతులు రాగానే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ యూనిట్లు ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సౌర ప్యానెళ్లు ఉచితంగా ఇస్తాం. బీసీలకు కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు సమకూరుస్తాం. కరెంటు ఉత్పత్తి చేసుకుని ఎలక్ట్రికల్ వాహనాలు కూడా ఉపయోగించుకోవచ్చు.

**మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు**

మహిళల భద్రతకు శక్తి టీం లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరికింది. డ్రగ్స్ అమ్మినా, తీసుకున్నా తాటతీస్తాను. ఈగల్ వ్యవస్థ తెచ్చి కట్టడి చేశాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేదు. రాష్ట్రమంతటా రోడ్లపై గోతులు పెట్టి పోయారు. ఆ గోతులు పూడ్చేందుకు రూ.1,200 కోట్లు ఖర్చయింది. 20 వేల కిలోమీటర్ల రోడ్లు మరమ్మతులు చేశాం. గత ప్రభుత్వంలో చెత్త పైనా పన్ను వేశారుకానీ చెత్త మాత్రం తీయలేదు. మేం రాగానే చెత్త పన్ను రద్దు చేశాము. 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ నాటికి తీసేస్తాం. ఆర్య వైశ్యుల ఇలవేల్పు కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం. అమరావతిలో ఐదు ఎకరాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం నెలకొల్పుతాం. టీచర్ల కు మేలు జరిగేందుకు 177 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ. 213 కోట్ల సరండర్ లీవ్ లకు డబ్బులు ఇచ్చాం. ఉద్యోగుల డబ్బులు, ప్రావిడెంట్ ఫండ్ లు గత పాలకులు వాడేసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక రూ.7,500 కోట్లు చెల్లించాం. అంగన్వాడీ , ఆశాలకు రూ. లక్షా5 0 వేల మేర లబ్ధి చేకూర్చేలా గ్యాట్యుటీ ఇచ్చాం. నవజాత శిశువులు కోసం 11 వస్తువులతో ఎన్టీఆర్ బేబీ కిట్లు తెస్తున్నాం. యువత కోసం పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల హామీ నిలబెట్టుకుంటాను. ఏపీలో ఎలా పెట్టుబడులు పెట్టాలని ఢిల్లీలో పారిశ్రామికవేత్తలు అడిగారు. ఇక్కడ సీబీఎన్ ఉన్నాడు...రండి అని చెప్పాను. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఒక్కరూ ఇద్దరికంటే తక్కువ కాకుండా పిల్లల్ని కనాలి.

**కోనసీమ ఒకప్పుడు అందాలసీమ**

కోనసీమ ఒకప్పుడు అందాలసీమ. ఇక్కడ తలసరి ఆదాయం తగ్గింది. తలసరి ఆదాయం, అభివృద్ధిలో కోనసీమ కంటే అనంతపురం ముందుంది. ఆక్వా పెంపకం, కొబ్బరి తోటల సాగుతో కొంత వరకే ఆదాయం వస్తోంది. పాడి పరిశ్రమలు కూడా అభివృద్ధి కావాలి. కోకో వేస్తే అదనపు ఆదాయం వస్తుంది. 90 వేల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. వీటిలో కోకో లేదా పశుగ్రాసం వేస్తే ఆదాయం రెట్టింపవుతుంది. కోనసీమ జిల్లాలో పేదలకు రెండు గేదెలు అందిస్తే వారు ఆర్థికంగా ఎంతోకొంత సంపాదించుకుంటారు. వీరికి సాయంపై చర్యలు తీసుకుంటాము. ఈ జిల్లాకు నా మిత్రుడు బాలయోగి గుర్తొస్తాడు. అతడు మామూలు కుటుంబంలో పుట్టి లా చేశాడు. దళితుడిని పార్లమెంటు స్పీకర్ చేసిన ఘనత టీడీపీదే . టీడీపీ అన్ని కులాలు, అన్ని వర్గాల పార్టీ. 1996లో గోదావరి తుఫాను సమయంలో నేను రాజమండ్రికి సచివాలయాన్ని తీసుకొచ్చి 15 రోజులు ఇక్కడి నుంచే పనిచేశాను.

**తప్పు చేస్తే తాట తీస్తా**

ఇటీవల ఒక పాస్టర్ మరణాన్ని హత్యగా చిత్రీకరించి కొందరు విష ప్రచారం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు, ఘోరాలు చేయడం వారికి అలవాటుగా మారింది. బాబాయ్‌ని చంపి గుండెపోటుగా ప్రకారం చేసి తెల్లారేసరికి నారాసుర రక్త చరిత్రగా చిత్రీకరించి డ్రామాలాడారు. గత ప్రభుత్వంలో టీటీడీలో కూడా అరాచకాలు చేసి ఇప్పుడు మనమేదో విఫలమైనట్టు విష ప్రచారం చేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్ లో మత కల్లోలాలు సృష్టిస్తే టీడీపీ వచ్చాక మత సామరస్యాన్ని కాపాడింది. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారు.

**పీ4తో పేదరిక నిర్మూలన**

మడికి లక్ష్మి, చెయ్యేరు : నా భర్త కేన్సర్ తో చనిపోయాడు. నాకు ముగ్గురు ఆడపిల్లలు. నాకు సొంత ఇల్లు కూడా లేదు. పూట గడవడం కష్టంగా ఉంది. వితంతు పింఛను ఇప్పించి, ఇల్లు కట్టించండి. సీఎం ; మడికి లక్ష్మి భర్త కేన్సర్ తో చనిపోవడం బాధిస్తోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో మెరుగైన సేవలకు ఒప్పందం కుదుర్చుకున్నాము. లక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆమెకు పెన్షన్ తో పాటు ఇల్లు కూడా కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. నాగేంద్ర రావు, మార్గదర్శి : మేము చిన్న కుటుంబం నుంచి వచ్చాము. ఆక్వాలో సంపాదించాము. పేదలకు సాయం చేయాలని అనుకుంటున్నాము.



# రేషన్ కోసం పడిగాపులకు చెక్

**● ఇకపై 15 రోజులపాటు రేషన్ పంపిణీ ● చౌకధరల దుకాణాల ద్వారా రెండుపూటలా పంపిణీ ● ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలు గత జగన్ ప్రభుత్వంలో మూసేసి, ఇంటింటికి అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారని ఆచరించలేదని మండిపడ్డారు. రూ. 1600 కోట్లతో వాహనాలు కొను గోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో 1-2 రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని చెప్పారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని తెలిపారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు. వీటిని అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# పేద ప్రజల కళ్లల్లో సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

**● ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో సామాజిక భద్రత ● నిడదవోలు పట్టణంలోని 4,8 వార్డుల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ ● ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ చేయడంపై లబ్ధిదారులు హర్షం ● జూన్‌లో పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం ● ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తామని వెల్లడి ● ప్రభుత్వ పనితీరు విషయంలో ప్రజల సంతృప్త స్థాయి పెరిగిందని స్పష్టం చేసిన మంత్రి కందుల దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో నిరుపేదలకు భరోసా అందిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం నిడదవోలు పట్టణంలోని 4,8 వ వార్డుల్లో పర్యటించిన మంత్రి దుర్గేష్ ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్త స్థాయిని అడిగి తెలుసుకున్నారు. సంతృప్త స్థాయి పెరగడానికి ఇచ్చిన హామీల అమలు చేయడమే కారణమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ చేపట్టామన్నారు. ప్రజల సామాజిక భద్రత కూటమి ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సకాలంలో అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం చాలీచాలని పెన్షన్లు అందిస్తే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో అవ్వాతాతలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 అందిస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.2000 పెన్షన్ ను రూ.3000 చేయడానికి 5 ఏళ్ల సమయం తీసుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ను రూ.4000కు పెంచి ఇంటి వద్దనే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిందని అయినప్పటికీ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం ఉన్నా కూడా వాటిని లెక్కచేయకుండా పేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేస్తున్నామన్నారు. నాడు కొందరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటింటికి పెన్షన్ అందివ్వరని దుష్ప్రచారం చేశారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ -6 హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు తెరిచే నాటికి తల్లికి వందనం, ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేస్తామన్నారు.



## పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా పదవీ బాధ్యతలు స్వీకరణ

అమరావతి మే 31, 2025: డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ హరీష్ కుమార్ గుప్తా . నేడు మంగళగి రిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ దళాధిపతిగా పదవీ భాధ్యతలు స్వీకరించారు. 1992 బ్యాచ్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్ ఛార్జి డీజీపీ గా అదనపు బాధ్య తలు నిర్వహిస్తున్నారు. నేడు పదవీ భాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా డీజీపీగా నేటి నుంచి రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. గత నాలుగు నెలలుగా ఇన్ ఛార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన పోలీసుశాఖలో తనదైన ముద్ర వేశారు. ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డీజీపిగా పదవీ విరమణ చేసిన తర్వాత మళ్లీ హరీష్ కుమార్ గుప్తాకే ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్ ఛార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇవాల్టి నుంచి హరీష్ కుమార్ గుప్తా పూర్తిస్థాయి డీజీగా వ్యవహరించనున్నారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్సీ షెడ్యూల్ విడుదల




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు షెడ్యూల్ విడుదల అయ్యింది. జూన్ 6 నుంచి 30 వరకు జరుగనున్నాయి. మొత్తం 3.35 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2024 పరీక్షల షెడ్యూల్ అధికారికంగా విడుదలైంది. స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ, టీచర్ పోస్టుల భర్తీకి చేపట్టిన ఈ పరీక్షలు జూన్ 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది.గతంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన 16,347 పోస్టుల భర్తీ కోసం ఈ మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుతోంది. ఉద్యోగ అవకాశాల కోసం లక్షలాది మంది అభ్యర్థులు ముందుకొచ్చారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం, ఏపీతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు కలిపి మొత్తం 3,35,401 మంది ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థుల సంఖ్య భారీగా ఉండటంతో పరీక్ష కేంద్రాలను రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల్లోనూ ఏర్పాటు చేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోని కొన్ని నగరాల్లోనూ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థులు ఎంచుకున్న ప్రాధాన్యతల మేరకు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. చాలామందికి వారు ఎంచుకున్న కేంద్రాల్లోనే పరీక్ష రాసే అవకాశం లభించింది. ప్రతి అభ్యర్థికి హాల్ టికెట్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగనున్నాయి. ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న వేలాది మంది అభ్యర్థులకు ఈ మెగా డీఎస్సీ కీలక అవకాశంగా నిలవనుంది.

# వాట్సాప్ ద్వారా డీఎస్సీ హాల్ టికెట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ మెగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏపీ డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ద్వారా తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, అభ్యర్థులకు వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. దీనికోసం అభ్యర్థులు 95523 00009కు మెసేజ్ చేస్తే సరిపోతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ అభ్యర్థులకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల తమ నియబద్ధత నెరవేరిందని, డీఎస్సీలో అభ్యర్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని మంత్రి కోరారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. "ప్రియమైన అభ్యర్థులారా! మెగా డీఎస్సీ-2025 హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే 95523 00009 నంబర్‌లో సర్వీస్ ద్వారా కూడా వాటిని పొందవచ్చు. నిర్వహణ పట్ల మా నిబద్ధత నెరవేరింది. ఇప్పుడు మీ వంతు వచ్చింది! మీరు పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి. అందుకు మీకు శుభాకాంక్షలు. మీరు మీ వంతు కృషి చేసి అద్భుతమైన ఫలితాలతో బయటకు రావాలని కోరుకుంటున్నాను!" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇక, ఈ డీఎస్సీ పరీక్షలు జూన్ 6 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. అందుకు తగట్లుగా పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కాగా, ఈ మెగా డీఎస్సీ ద్వారా 16, 347 టీచర్ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనున్న విషయం తెలిసిందే.

## కొత్తగా మంజూరైన పింఛన్లు అందజేసిన
# మంత్రి కొలుసు పార్థ సారధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో సచివాలయం సిబ్బంది చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారథి ఆకస్మికంగా పరిశీలించి స్వయంగా కొందరు లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి మంత్రి పింఛన్ సొమ్ము అందజేశారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పెంచి అందచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది కి ప్రతీ నెల 2712 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్లుగా అందిస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణం శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆగిరపల్లి మండలం ఆగిరపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయతగా పలకరిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పెన్షన్ మొత్తాన్ని 2 వేల నుండి 3 వేల రూపాయలకు పెంచడానికి గత ప్రభుత్వానికి 5 సంవత్సరాల సమయం పడితే తాము 10 రోజుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మొత్తాన్ని 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచామన్నారు. ప్రతీ నెల మొదటి తేదీనే మొత్తం పెన్షనర్ల అందరికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందించడం జరుగుతుందని, సమయంలో ఇంట్లో లేని వారికి 2వ తేదీన పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఆగిరపల్లి మండలంలో 9,425 మందికి గాను రూ.4,12,9,950,కోట్ల అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు .1 తేది ఆదివారం కావడంతో ఒకరోజు ముందే భారత దేశంలో 31 తేదిన పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ప్రజలందరూ కూటమి సభ్యులతో చారిత్రాత్మక విజయాన్ని అందించారని, ఆ విజయాన్ని బాధ్యతగా భావించి ప్రజల ఆకాంక్షల మేరకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసినప్పటికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వ మాది అన్నారు ఎన్ని ఇబ్బందులు ఉన్న 1 తేది ఉదయం 5 గంటలకే వృద్ధప్య పెన్షన్లు అందిస్తున్న ప్రభుత్వం మాది అన్నారు రానున్న 5 సంవత్సరాల్లో చింతలపూడి ప్రాజెక్టు పనులు పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి సమస్యను తీరుస్తామని ఇల్లు లేని ప్రతీ నిరుపేదలకు రానున్న 5 ఏళ్లలో పక్కా ఇళ్లు కట్టించే భాధ్యత కూటమి ప్రభుత్వానిదని అన్నారు. పేదవాడికి ఏ సమస్య వచ్చినా నేరుగా నా దగ్గరకు వచ్చి పని చేయించుకోచ్చని మధ్యవర్తిత్వం దళారీలకు తావులేదని తెలిపారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ఆర్డీఓ లతో ప్రత్యేక సమీక్ష ఏర్పాటు చేస్తానని మండలంలో భూ సమస్యలు చాలా మంది ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. వీటి కోసం జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ లతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# ఐపీఎస్ అధికారి పీఎస్సార్‌కు అస్వస్థత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీపీఎస్సీ అక్రమాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు మరోసారి అస్వస్థతకు గురయ్యారు. బీపీలో హెచ్చు తగ్గులు ఉండటంతో పీఎస్సార్‌ను విజయవాడ జైలు నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా.. మొదట్లో ముంబై నటి కాదంబరి జత్వానీని అక్రమంగా నిర్బంధించి కేసు పెట్టారంటూ పీఎస్సాఆర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సమయంలోనే ఏపీపీఎస్సీలో అనేక అవకతవలకు పాల్పడ్డారంటూ ఐపీఎస్ అధికారిపై అభియోగాలు నమోదు అయ్యాయి. పేపర్ మూల్యాంకణానికి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తుల ద్వారా వ్యవహారం నడిపించారని పీఎస్సార్‌తో పాటు ధాత్రి మధును కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపై ఇరువురిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారు కూడా. రెండు రోజుల క్రితం జత్వానీ కేసులో హైకోర్టు ఐపీఎస్ అధికారికి బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏపీపీఎస్సీ కేసులో మాత్రం రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్నారు. ఇటీవల కాలంలో వయసు రీత్యా బీపీలో హెచ్చుతగ్గులు రావడంతో ఆంజనేయులు ఇబ్బంది పడుతున్నారని జైలు అధికారులు చెబుతున్నారు. దీంతో వారం క్రితమే ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మళ్లీ శనివారం గతంలో మాదిరిగానే బీపీలో హెచ్చుతగ్గులు రావడంతో పీఎస్సార్‌ను జిల్లా జైలు అధికారులు జైలు నుంచి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ఐపీఎస్‌కు వైద్యులు చికిత్స అందజేస్తున్నారు.




## వాస్తవాలను మరుగున పెట్టి మాపై బురద జల్లడం సిగ్గుచేటు.. జగన్‌పై లోకేష్ ఆగ్రహం..!

ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఫెయిల్ అయిన జగన్ రెడ్డి ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి నారా లోకేష్ అన్నారు. చిన్నప్పుడే టెన్త్ పేపర్లు ఎత్తుకుపోయిన మీ నుంచి హుందాతనం ఆశించడం తప్పే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూనిఫామ్ దగ్గర నుంచి చిక్కీ వరకూ పార్టీ రంగులు, మీ పేరు పెట్టుకొని ఇప్పుడు విలువలు మాట్లాడటం మీకే చెల్లిందని..ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా ఇచ్చే టెక్ట్స్ బుక్స్ రద్దు చేసిన మీరూ మాట్లాడటమేనా? అని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు కాపలా పెట్టిన మీరు ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జీఓ 117, ఇతర అసంబద్ధ నిర్ణయాల వలన మీ ఐదేళ్ల ఏలుబడిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్ల బాట పట్టారన్నారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సిద్ధం చెయ్యకుండానే వెయ్యి పాఠశాలల్లో సిబిఎస్ఈ పరీక్షా విధానాన్ని మీరు తీసుకొచ్చారని..నేను మంత్రి అయిన వెంటనే నిర్వహించిన టెస్ట్ లో 90శాతం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని చెప్పారు. పదో తరగతి ఫెయిల్ అయితే చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని.. ముఖ్యంగా ఆడపిల్లలు అయితే చదువు ఆపించి పెళ్లి చేస్తారన్నారు. వారి భవిష్యత్తు కోసం ఆలోచించే సిబిఎస్ఈ పరీక్షా విధానాన్ని వాయిదా వేశామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను సిద్ధం చేసిన తరువాతే సిబిఎస్ఈ పరీక్షా విధానాన్ని అమలు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మీరు భ్రష్టు పట్టించిన వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. టీచర్ ట్రాన్సఫర్ యాక్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ చేపడుతున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కేజీ నుండి పీజీ వరకూ పాఠ్య ప్రణాళిక మారుస్తున్నాం. ఈ ఏడాది 45,96,527 లక్షల విద్యార్థుల జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడం జరిగింది. రీ కౌంటింగ్/ రీ వెరిఫికేషన్ తరువాత మార్కులలో వ్యత్యాసం వచ్చిన జవాబు పత్రాల సంఖ్య 11,175. 99.75 శాతం ఖచ్చితత్వంతో మూల్యాంకనం జరిగింది.

# అనకాపల్లి జిల్లాలో 'టాయ్స్ పార్కు' ఏర్పాటు దిశగా అడుగులు

● బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితులకు పరిహారంపై జిల్లా కలెక్టర్‌తో సమీక్ష ● కూటమి ప్రభుత్వ పాలనలో జోడెడ్లలా సంక్షేమం, అభివృద్ధి ● ఉద్దండపురంలో ఇంటింటికెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన హోంమంత్రి ● నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం ● జూన్ నుంచి తల్లికి వందనం, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ● రెండో విడత ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభించిన హోంమంత్రి అనిత ● దీపం-2 పథకం ప్రారంభోత్సవంలో టీ తయారు చేసి అందించిన హోంమంత్రి ● నక్కపల్లిలో టీడీపీ కార్యకర్త ఆవాల నాగేశ్వరరావుకు పరామర్శ ● పాయకరావుపేట ప్రజల రుణం తీర్చుకుంటా .. ● పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలతో మమేకమైన హోంమంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేస్తోన్న బల్క్ డ్రగ్ పార్క్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భాగంగా అన్ని సదుపాయాలతో లే అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో సహా ఏపీఐఐసి, రెవెన్యూ అధికారులు, నిర్వాసిత గ్రామాలైన డి ఎల్ పురం, రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు గ్రామాల సర్పంచ్ లు, నాయకులతో హోంమంత్రి అనిత ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సుదీర్ఘ తీరప్రాంతం, రవాణాకు అనువుగా జాతీయ రహదారితో అనుసంధానం కలిగి ఉన్న అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో అనుకూలమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో రూ. కోట్ల పెట్టుబడులతో బల్క్ డ్రగ్, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. భూ సేకరణలో భాగంగా నిర్వాసితులైన ప్రజలకు బోధిగలం గ్రామం వద్ద 151 ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి 5 సెంట్లు స్థలం , ఇల్లు నిర్మించుకోవడానికి రూ.9 లక్షల ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. మొత్తం రూ. 693 కోట్లతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని అమలు చేస్తున్నామన్నారు. అందులో రూ. 209 కోట్లు నిర్వాసితులకు సకలసదుపాయాలతో లేఅవుట్ తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పాఠశాల,అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్, ఆట స్థలం తదితర అన్ని సదుపాయాలు లే అవుట్‌లో ఉంటాయన్నారు. నిర్వాసిత గ్రామాలలో భూములు త్యాగం చేసిన కుటుంబాలకు చెందిన 289 మంది చదువుకున్న యువతీ,యువకులు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారికి ఒక్కొక్కరికి రూ.30 వేలు వెచ్చించి నైపుణ్య శిక్షణ ఇచ్చి, అర్హతకు తగిన ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా హోంమంత్రి కోరారు. నిర్వాసిత గ్రామాల సర్పంచులు, నాయకులు వారి గ్రామాలకు సంబంధించి లేవనెత్తిన సమస్యలను.. అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో టాయ్స్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, దాని ద్వారా 25వేల మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని హోంమంత్రి స్పష్టం చేశారు.

అంతకుముందు పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు. అనంతరంగ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామస్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న మౌలిక సదుపాయాలలో లోటుపాట్ల గురించి ప్రజలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఇటీవలే ఉద్దండపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఆవాల నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో ఇంటికి వెళ్లి హోంమంత్రి పరామర్శించారు. అనంతరం టీడీపీ కార్యకర్త ఆవాల గోవింద్ ఇంటికి వెళ్లిన మంత్రి అనిత..దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా టీ తయారు చేశారు. ఆ కుటుంబంలోని చిన్నారుల చదువు, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుంటూ స్వయంగా తేనీరు అందించారు. తనపై నమ్మకంతో గెలిపించిన పాయకరావుపేట ప్రజల రుణం తీర్చుకుంటానని హోంమంత్రి అన్నారు.ఆదివారం సెలవు కావడంతో, ఫించన్‌లను ఒకరోజు ముందుగా శనివారం రోజునే కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాయకరావుపేట పట్టణంలో ఇప్పటికే అన్నా క్యాంటీన్‌కి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్ వద్ద కూడా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జూన్ నెల నుంచి తల్లికి వందనం పథకం అమలులోకి వస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా ఈ ఆగస్టు 15 నుంచే ప్రారంభం కానుందన్నారు. గ్రామంలోని వీధివీధిన కలియతిరుగుతూ తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఉద్ధండపురం జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తనకు దృష్టికి వచ్చిన నేపథ్యంలో ప్రమాదాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను హోంమంత్రి అనిత ఆదేశించారు.

# యోగా డేపై కోవిడ్ ప్రభావం

● 21న విశాఖ సాగర తీరంలో యోగా డేకు ప్రధాని రాక
● పెద్ద సంఖ్యలో జనసమీకరణకు ప్రభుత్వ చర్యలు ● ప్రజల్లో అందోళన




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోది విశాఖ పర్యటనపై కొవిడ్ ప్రభావం చూపే అవకాశాలు కనపడుతున్నాయి. ఒక వైపున ప్రభుత్వం ఈ నెల 21న విశాఖసాగర్ తీరంలో చేపట్టనున్న యోగా డేకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. మరో వైపున ఈ కార్యక్రమం పట్ల అవగాహన పెంచడానికి, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రతీ రోజు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. వాటికి పెద్ద సంఖ్యలో ప్రజలు, అధికారులు, సిబ్బంది హాజరవుతున్నారు. అయితే గత నాలుగురోజుల నుంచి కరోనా బారిన పడుతున్న ప్రజల సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం వీరి సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ, కొవిడ్ పెరిగే అవకాశాలు ఉన్నాయనే భయం అధికారుల్లో వెన్నాడుతోంది. కొవిడ్ బాధితుల సంఖ్య క్రమంగా పెరిగితే అధి ప్రధాని కార్యక్రమ విజయంపై ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే విశాఖలోని మద్దిలపాలెం, అక్కయ్యపాలెం, గాజువాక తదితర చోట్ల, రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయి. పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొవిడ్ కేసులు ప్రారంభం అయ్యాయి. అలాగే ఇతర ప్రాంతాల్లో కేసుల సంఖ్య పెరుగుతున్నాయి.

ఈ నేపథ్యంలో గత పరిస్థితులు పునరావృతం అవుతాయేమోనన్న ఆందోళన నెలకొంది. అయినప్పటికీ ప్రభుత్వం అంతర్జాతీయ యోగా డే వేడుకలను జూన్ 21న భారీ స్థాయిలో విశాఖ సాగర తీరాన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుండడం చర్చనీయాంశమైంది. సామూహిక కార్యక్రమాలు, పార్టీ మీటింగులు, సామూహిక పూజలు ఎక్కడా నిర్వహించకూడదని, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఎయిర్ పోర్టులు.. ఇలా అన్నిచోట్లా కోవిడ్-19 రూల్స్ను ఫాలో కావాలని ప్రజలకు రాష్ట్ర హెల్త్ డైరెక్టరేట్ తొలి గైడెన్స్ ద్వారా తెలియజేసింది. ఇవేమీ పట్టకుండా జూన్ 21న యోగా డే పేరుతో యోగాంధ్ర కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం విశాఖ సాగర తీరం వేదికగా నిర్వహించడానికి సిద్ధమయ్యాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానుండడంతో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ ఆర్కె బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకూ సుమారు 20 కిలోమీటర్ల మేర ఒక బ్రిడ్జిలా రెండు లక్షల మంది జనాన్ని పోగేసి వారిలో యోగా చేయించి ప్రపంచ రికార్డు నెల కొల్పాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో నెల రోజులుగా ప్రభుత్వ అధికారులు, టిడిపి కూటమి నేతలు ఏర్పాట్లలో నిమగమయ్యారు. యోగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కోవిడ్ గైడెన్స్ను పాటించకుండా రికార్డు కోసం యోగా డేకు భారీగా ఏర్పాట్లు చేస్తుండడంతో ప్రజారోగ్యం ఏమవుతుందోనన్న ఆందోళన సర్వత్రా నెలకొంది.

ఆరోగ్యరంగ నిపుణులు, మేధావుల్లో ఆందోళన

కోవిడ్ కేసులు పెరుగుతున్న తరుణంలో యోగా డే నిర్వహణపై ప్రభుత్వం ముందుకెళ్లడం పట్ల ఆరోగ్య రంగ నిపుణులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్కు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి.రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు లేఖ రాశారు.

రాష్ట్రంలో కరోనా తిరిగి రాకుండా నిరోధించేందుకు తక్షణ చర్యలను వైద్య, ఆరోగ్య శాఖ తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని జిల్లాలనూ అప్రమత్తం చేయాలని, ఆస్పత్రులను సంసిద్ధంగా ఉంచాలని కోరారు. అయితే యోగా ఢే ప్రభావం ఎటునుంచి ఎటువైపునకు వెళుతుందోనని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.




# అద్యంతం ఆసక్తికరంగా కొనసాగిన
# మిస్ వరల్డ్ పోటీలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మిస్ వరల్డ్ ఫైనల్స్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. శనివారం నాడు ఈ పోటీల ఫైనల్స్ జరుగుతున్నాయి. హైటెక్స్ వేదికగా ఘనంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పలువురు అందాల భామలు పాల్గొని కనువిందు చేస్తున్నారు. భాగ్యనగరంలోని హైటెక్స్ వేదికగా 72వ మిస్ వరల్డ్ ఫైనల్స్ కార్యక్రమం శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన 108మంది మగువలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇవాళ రాత్రి మిస్ వరల్డ్ ప్రపంచ విజేత ఎవరో తేలనుంది. మిస్ వరల్డ్ కిరీటం కోసం ఫైనల్స్కి చేరిన వారు పోటీపడుతున్నారు. సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో అందాల భామలు పాల్గొని తమ ప్రతిభను చాటడంతోపాటు, తెలంగాణలో ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్టుగా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇస్తున్నారు. కాగా, ప్రముఖ మానవతావాది, నటుడు సోనూసూద్కు మిస్వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రదానం చేయనున్నారు. మరోవైపు ఫైనల్స్కు ఆయన న్యాయనిర్ణేతగానూ వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధారెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్ వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది. కొన్ని దేశాల్లో జాతీయ టెలివిజన్లో ప్రసారం అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా హై డెఫినిషన్లో అందుబాటులో ఉంది.

సాయంత్రం 6.30లకి మిస్ వరల్డ్ ఫినాలే ప్రారంభమైంది. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర టూరిజం శాఖ, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ భారీ ఏర్పాట్లు చేసింది. గ్రాండ్ ఫినాలేకి 3,500 మంది గెస్టులుగా వ్యవహరించనున్నారు. గ్రాండ్ ఫినాలేకి టాలీవుడ్, బాలీవుడ్ నటీనటులు పాల్గొననున్నారు. ఫినాలే కోసం రూ.7 కోట్లకు పైగానే ఖర్చుచేశారు. ముంబైకి చెందిన ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థకు అప్పగించారు. ఫినాలే ఈవెంట్ను 2016 మిస్ వరల్డ్ విన్నర్ స్టెఫినీ డెల్ వాలే, సచిన్ కుంభర్ హోస్ట్ చేయనున్నారు. బాలీవుడ్ తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ కట్టర్ స్పెషల్ లైవ్ షో ఇవ్వనున్నారు. మిస్ వరల్డ్ న్యాయనిర్ణేతలుగా నటుడు సోనుసూద్, సుధారెడ్డి, 2014 మిస్ ఇంగ్లాండ్ కరీనా టర్రెల్ వ్యవహరించారు. ప్రత్యేక అతిథిగా 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంతడ్డి హాజరవనున్నారు. ఫినాలేలో మిస్ వరల్డ్ హ్యూమానిటరియన్ అవార్డును సోనుసూద్ అందుకోనున్నారు. విన్నర్ను మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ ప్రకటించనున్నారు. విజేతకు 6.21 కోట్ల విలువగల బ్లూ క్రౌన్ 2024 మిస్ వరల్డ్ క్రిస్టినా అలంకరించనున్నారు. విశ్వసుందరికి రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కనున్నది. ఫినాలేలో 40 మంది సుందరీమనులు పోటీపడనున్నారు. టాప్ 40లో ఇప్పటికే 16 బెర్తు ఖరారైంది. ఈ రోజు జరిగే క్వార్టర్స్ ఫైనల్స్లో 24మందిని జూరీ మెంబర్లు ఎంపిక చేయనున్నారు. బ్యూటీ విత్ ఏ పర్సస్లో విజేతలుగా మిస్ ఇండోనేషియా, మిస్ వేల్స్, మిస్ ఉగాండ నిలిచారు. బ్యూటీ విత్ ఏ పర్సస్, టాలెంట్ ఈవెంట్ రెండింట్లోనూ మిస్ ఇండోనేషియా మోనిక కేజియా గెలిచారు. స్పోర్ట్స ఈవెంట్లో విజేతగా మిస్ ఎస్తోనియా నిలిచారు. హెడ్-టు-హెడ్ రౌండ్లో మిస్ టర్కీ గెలుపొందారు. ఫ్యాషన్ గ్రాండ్ ఫినాలేలో టాప్ మోడల్గా మిస్ ఇండియా నందినీ గుప్తా నిలిచారు.

ఫైనల్స్లో ఎంపిక విధానం

108 మంది పోటీదారుల్లో ప్రతి ఖండం (అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా, ఓషియానియా) నుంచి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్కు చేరారు. కొందరు పోటీదారులు ఫాస్ట్-ట్రాక్ ఛాలెంజ్ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్కు చేరుకున్నారు. హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (ట్రినిటాడ్ అండ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్), బ్యూటీ విత్ ఏ పర్పస్ ద్వారా వలేరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్). హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా), టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఏ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా), మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్) స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్తోపాటు బ్యూటీ విత్ ఏ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా, ఓషియానియా: టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఏ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం), మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జ్ ప్యానెల్ ద్వారా ఎంపిక చేస్తారు. ఈ ఫైనల్ షో సమయంలో నేరుగా వెల్లడించారు. క్వార్టర్ ఫైనల్స్ నుంచి, ప్రతి ఖండం నుంచి టాప్ 5, ఆ తర్వాత టాప్ 2, చివరిగా నలుగురు ఖండాలకు సంబంధించిన విజేతలు ఎంపికవుతారు. వారు చివరి ప్రశ్నకు సమాధానం ఇవ్వడం ద్వారా కొత్త మిస్ వరల్డ్ ఈ రాత్రి ఎన్నుకుంటారు. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా (71వ మిస్ వరల్డ్) కొత్త మిస్ వరల్డ్ విజేతకు కిరీటం అందజేశారు.









## పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ పదవీ బాధ్యతలు స్వీకరణ..

పదవీ విరమణతో సంబంధం లేకుండా రెండేళ్లు విధుల్లో కొనసాగుతారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ దళాధిపతిగా హరీష్ కుమార్ గుప్తా శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన హరీష్ కుమార్ గుప్తా విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్ పోస్టులో కొనసాగుతూ ఇన్ ఛార్జి డీజీపీ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శనివారం పదవీ భాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా పదవీ విరమణ తేదీతో సంబంధం లేకుండా డీజీపీగా నేటి నుంచి రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

గత నాలుగు నెలలుగా ఇన్ ఛార్జి డీజీపీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన పోలీసుశాఖలో తనదైన ముద్ర వేశారు. ఈ ఏడాది జనవరిలో ద్వారకా తిరుమలరావు డీజీపిగా పదవీ విరమణ చేసిన తర్వాత మళ్లీ హరీష్ కుమార్ గుప్తాకే ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఇన్ ఛార్జిగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇవాళ్టి నుంచి హరీష్ కుమార్ గుప్తా పూర్తిస్థాయి డీజీగా వ్యవహరించనున్నారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తాను పలువురు సీనియర్ పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర మ్యూజియం ఆధునీకరణ



### చైర్మన్ బీ.ఆర్. నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల పవిత్ర క్షేత్రంలో భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని మరింత తలపించేలా శ్రీ వేంకటేశ్వర మ్యూజియం ఆధునీకరణ పనులను ఉండాలని టీటీడీ బోర్డు చైర్మన్ బీ.ఆర్. నాయుడు కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన మ్యూజీయంను తనిఖీ చేశారు. ఆయనతో పాటు బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. టీటీడీ, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సహకారంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంగా అభివృద్ధి చేస్తున్న గ్యాలరీలను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు అనేక సూచనలు చేస్తూ, మ్యూజియం రూపకల్పనలో శ్రద్ధ పెట్టాలని కోరారు. తిరుమల క్షేత్ర చరిత్ర, వైభవం, పురాణ నేపథ్యం, భక్తుల విశ్వాసానికి ప్రతిబింబంగా మ్యూజియం ఉండాలనీ, భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేందుకు ఇది ఓ కీలక వేదికగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలలో డిప్యూటీ ఈవో మరియు ఆరోగ్య శాఖ ఇన్చార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఏవిఎస్వో విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన : సజ్జల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్య దేశంలోని ఆంధ్రప్రదేశ్ అనే ఒక్క రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని, ఇప్పటికే వ్యవస్థలన్నింటినీ ధ్వంసం చేశారని, తమ రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుగుణంగా అన్ని వ్యవస్థలను నడిపిస్తున్నారని వైయస్ఆర్సీపీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. నెల్లూరులో శనివారం ఆయన నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు చెప్పినట్లుగా రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తామని పదే పదే కూటమి నాయకులు చెబుతుంటే ఏదో అనుకున్నామని, ఆ రాజ్యాంగం ఇంతదారుణంగా ప్రజాస్వామ్యానికి పాతర వేసే విధంగా ఉంటుందని తాము ఊహించలేదని, గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. వ్యవస్థలన్నింటిని చేతిలోకి తీసుకుని ఒక పద్దతి ప్రకారం తప్పుడు కేసులు బనాయిస్తూ నాయకులను, తమకు ఎదురు చెప్పిన వారిని వేధించే తీరు చూస్తే దిగ్భ్రాంతి కలుగుతోందని అన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతులలో వార్త రాయడం వారు రాసిన విధంగానే వైఎస్సార్సీపీ నాయకులపై కేసులు పెట్టడం ఎక్కడ ఉన్నవారిని పట్టుకు రావడంతో జైళ్లలో తోయడం ఇదే రెడ్ బుక్ రాజ్యాంగంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు మరీ దిగజారిపోయారని అన్నారు. తెనాలిలో యువకులను నడిరోడ్డుపై అరికాళ్ళపై కొట్టిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. తప్పు చేసి ఉంటే దానికి అనుగుణంగా కేసులు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరిచి వారికి తగిన శిక్ష పడేలా చూస్తారుగానీ, ఇలా లాఠీలు మార్చి మార్చి కొట్టడమనేది అత్యంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## మిస్ తెలుగు యూఎస్ఏ కిరీటం సొంతం చేసుకున్న పోలవరం భామ..




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం గ్రామానికి చెందిన యువతి అమెరికాలో తన ప్రతిభతో మన్ననలు అందుకుంటోంది. కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోలవరం భామ మిస్ తెలుగు యూఎస్ఏ కిరీటం సొంతం చేసుకుంది. పోలవరానికి చెందిన జాగాబత్తుల దుర్గాప్రసాద్, శ్రీవల్లి దంపతుల ఏకైక కుమార్తె నాగ చంద్రికా రాణి అమెరికాలోని ఫ్లోరిడాలో ఎంఎస్ చదువుతోంది. ఈనెల 25వ తేదీన డల్లాస్లో తెలుగు సంఘాల ఆధ్వర్యంలో మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలు నిర్వహించారు. ఈ పోటీ నాగ చంద్రికా రాణి ఎంతో ఆసక్తితో పాల్గొంది. టాలెంటెడ్ కేటగిరీలో అనేక మంది తెలుగు యువతులు పాల్గొనగా, నాగచంద్రికారాణి ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. చంద్రికారాణి ఒకటి నుంచి 10వ తరగతి వరకూ ఉయ్యూరులో, ఇంటర్, ఇంజినీరింగ్ విజయవాడలో పూర్తి చేసింది. 2023 సంవత్సరంలో ఎంఎస్ చేయడానికి అమెరికా వెళ్లిందని, ఆగస్టులో పూర్తవుతుంది.

## మూడో ప్రపంచ యుద్ధం రాజుకుంటుందా?

రష్యా వ్యవహరిస్తున్న యుద్ధ ధోరణి ప్రస్తుత ప్రపంచాన్ని అత్యంత ప్రమాదకరమైన దిశగా నడిపిస్తోంది. 2022లో ఉక్రెయిన్పై దాడి చేసి రష్యా ప్రపంచం అంతటినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇది కేవలం ఒక దేశంపై దాడి మాత్రమే కాకుండా, అంతర్జాతీయ నిబంధనల పట్ల ఒక పెద్ద అవమానంగా మారింది. ఉక్రెయిన్ విషయంలో రష్యా చూపిన అహంకార దృక్పథం, శాంతియుత పరిష్కారాల వైపుకు అడుగు వేయకపోవడం ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ యుద్ధం మూడవ ప్రపంచ యుద్ధానికి బీజం వేసే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే ఇది కేవలం రష్యా మరియు ఉక్రెయిన్ మధ్య యుద్ధం కాకుండా, పశ్చిమ దేశాలు, ముఖ్యంగా నాటో సభ్య దేశాలు మద్దతు ఇవ్వడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో విస్తరించే అవకాశాలు పెరిగాయి.

ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లోతైన ప్రభావాలకు లోనైంది. ముఖ్యంగా చమురు మరియు సహజ వాయువు ధరలు విపరీతంగా పెరగడం వల్ల పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. ఇది వినియోగదారులపై ధరల భారం పెరగడంలో ప్రతిఫలించగా, అనేక దేశాల్లో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. యూరప్ దేశాలకు అవసరమైన గ్యాస్కు ప్రధాన సరఫరాదారుడిగా ఉన్న రష్యా, తన యుద్ధ నెపథ్యంలో ఎలాంటి మానవతా భావన లేకుండా గ్యాస్ సరఫరాలను తగ్గించింది.

రష్యా తన అణ్వాయుధ శక్తిని ఒక బెదిరింపు ఆయుధంగా మలుచుకుంటున్న ధోరణి మరింత ఆందోళనకు గురిచేస్తోంది. అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పలుమార్లు అణ్వాయుధాల ప్రస్తావ-నతో ప్రపంచాన్ని బెదిరించిన సందర్భాలు ఉన్నాయి. ఇది ప్రపంచ దేశాల్లో భయాన్ని కలిగించడమే కాక, అణ్వాయుధ పోటీకి నాంది పలికేలా ఉంది. ఇది తృతీయ ప్రపంచ యుద్ధానికి దారి తీసే అత్యంత ప్రబలమైన సూచనలలో ఒకటి. ఎందుకంటే ఒకవేళ అణ్వాయుధాల వాడకంలో ఒక్క తప్పు జరిగినా, అది ప్రపంచాన్ని తుడిచిపెట్టివేసే ప్రమాదాన్ని కలిగిస్తుంది.

ఈ యుద్ధం వల్ల ప్రపంచం మొత్తం రెండు భాగాలుగా విడిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవైపు రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు ఒక భాగంగా ఏర్పడుతుంటే, మరోవైపు అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి నాటో దేశాలు మరో శక్తిగా నిలుస్తున్నాయి. ఇది శీతయుద్ధాన్ని తలపించే పరిస్థితిని మరల ఏర్పరిచింది. శీతయుద్ధం తరువాత ప్రపంచం కొంత సమతుల్యంగా ఉండగలిగినా, ఇప్పుడు రష్యా వల్ల మళ్లీ బహుశక్తి ఆధిపత్య పోటీ మొదలైంది. ఇది మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీయగల ప్రమాదకర పరిస్థితి.

రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ఎన్నో ఆంక్షలను అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు విధించాయి. అయితే ఆ ఆంక్షల వల్ల రష్యా వెనక్కి తగ్గకపోవడం, మరింతగా తన ఆర్థిక, రక్షణ వ్యవస్థలను శక్తిమంతంగా మలచుకోవడం ద్వారా రష్యా బలంగా నిలిచే ప్రయత్నం చేసింది. ఈ ఆంక్షలు ప్రపంచ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపడం వాస్తవం. ముఖ్యంగా పిండి ధాన్యాలు, ఎరువుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. ఉక్రెయిన్ ప్రపంచానికి గోధుమల గదిగా భావించబడుతుంది. అక్కడి యుద్ధం వల్ల గోధుమ సరఫరా పూర్తిగా ఆగిపోవడంతో ఆహార సంక్షోభం ఏర్పడింది.

ప్రపంచవ్యాప్తంగా రక్షణ ఖర్చులు భారీగా పెరిగాయి. దేశాలు తమ భద్రతను పటిష్టం చేసుకోవాలనే దృష్టితో రక్షణ బడ్జెట్లు పెంచాయి. ఇది అభివృద్ధి వ్యయాలను తగ్గించి, సామాజిక సంక్షేమ కార్యక్రమాలపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల పేద ప్రజల జీవన నాణ్యత దెబ్బతింటుంది. రష్యా యుద్ధ ధోరణి ప్రపంచాన్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది. అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాలు అన్నీ రష్యా చేతిలో లెక్కచేయబడకుండా ఉండటం భవిష్యత్లో ఇతర దేశాలకు కూడా దారితీయవచ్చు అనే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ఇది శాంతి కోసం పోరాడే దేశాలకు మిగిలే సందేశాన్ని నిర్వీర్యం చేస్తుంది.

ప్రపంచ రాజకీయ వ్యవస్థలో రష్యా వ్యవహరిస్తున్న తీరు అనేది శాంతికి పూర్తిగా వ్యతిరేకమైనది. ఇది కేవలం ఉక్రెయిన్పై దాడితో ముగిసిపోదు. ఈ ధోరణి కొనసాగితే, రష్యా తన పరిధిని విస్తరించాలనే యత్నంలో మరిన్ని చిన్న దేశాలపై రాజకీయ, సైనిక ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. ఇది ప్రత్యక్షంగా నాటో దేశాలతో ఘర్షణకు దారితీయవచ్చు. ఒకవేళ నాటోలో సభ్యదేశంపై దాడి జరిగితే, నాటో చట్టాల ప్రకారం అన్ని దేశాలు కలసి ఆ దాడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇది యుద్ధాన్ని అంతర్జాతీయంగా విస్తరించగలిగే ఘట్టం.

ఇదే సమయంలో, చైనా, ఉత్తర కొరియా, ఇరాన్ వంటి దేశాలు కూడా రష్యా చర్యల పట్ల నిశ్శబ్దంగా ఉండటం, లేదా మౌన మద్దతు ఇవ్వడం, ఒక విపరీత ధోరణికి నాంది పలుకుతోంది. భవిష్యత్తులో ఈ దేశాలు తమ స్వంత ప్రయోజనాల కోసం సమాంతర దాడులకు దిగితే, ప్రపంచంలో అనేక ప్రాంతాలు మిలిటరీ జోక్యానికి గురవుతాయి. ఇది యుద్ధాన్ని కంట్రోల్ చేయలేని స్థితికి నెట్టుతుంది. అప్పుడు ప్రపంచ దేశాల మధ్య నేరుగా ఏర్పడే పోటీ అణు ఆయుధాల వాడకానికి దారి తీసే ప్రమాదం ఉంది.

# తెలుగు రాష్ట్రాలు-పగలు,ప్రతీకారాలు?

- ప్రజల అభివృద్ధి కన్నా ప్రతీకార ధోరణిపై ఎక్కువగా కేంద్రీకృతం
- ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న ప్రధాన రాజకీయ నాయకులు
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై తెలంగాణా సర్కారు విచారణలు
- జగన్ సర్కార్ లిక్కర్ స్కామ్ పై ఏపి ప్రభుత్వం ప్రత్యర్ధులకు బిగిస్తున్న ఉచ్చు
- అధికార పక్షం కక్ష సాధింపులంటూ ఎదురుదాడికి దిగుతున్న ప్రతిపక్షం



తేజస్వి
హైదరాబాద్

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం రాజకీయాలు ప్రజల అభివృద్ధి కన్నా ప్రతీకార ధోరణిపై ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమవుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాన రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ, కేసులు నమోదు చేయిస్తూ, రాజకీయంగా ఎదురుదెబ్బ ఇచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమవుతున్నారు. దీని ప్రభావం వల్ల ప్రజల ప్రాథమిక అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలు పక్కనపడుతున్నాయి. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం దీని ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఎన్జీటీ, కాగ్ వివిధ నివేదికలు విడుదల చేసి అనేక లోపాలను ఎత్తి చూపా యి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విచారణలకు వేగం రావడం, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ , ఆయన కుమారుడు కెటి ఆర్ , కుమార్తె కవిత, బంధువు హరీష్ రావు లాంటి నేతలపై ఆరోపణలు జరగడం రాజకీయ ప్రతీకార ధోరణిగా భావించబడుతోంది.

విచారణలు న్యాయపరమైన అంశాలుగా ఉండాల్సిన వేళ, అవి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడే సాధనంగా మారడం ప్రజల్లో గంభీర ఆందో ళనకు కారణమవుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ నేతలపై నేర ఆరోపణలను బహిర్గతం చేస్తూ రాజకీయ ప్రతీకార చర్యలను ప్రదర్శిస్తోంది. ప్రత్యుత్తరంగా బీఆర్ఎస్ కూడా అధికార పార్టీపైనా తీవ్ర విమర్శలు చేస్తోంది. ఈ పరస్పర దూషణల వల్ల పాలన సామర్థ్యం తగ్గిపోతోంది. అభివృద్ధి పథకాలు నిలిచిపోతున్నాయి.

ఇలాంటి విధానమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కనిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్రత్యర్థి చంద్రబాబు నాయుడుపై అనేక కేసులు పెట్టి, అరెస్టులు చేయడం, మీడియా వేదికలపై తీవ్ర విమర్శలు చేయడం రాజకీయ ప్రతీకార ధోరణిని స్పష్టం చేస్తోంది. టీడీపీ పాలనలో చేపట్టిన పలు ప్రాజెక్టుల పై విచారణలు చేపట్టడం, వాటిలో అవకతవకలు ఉన్నాయన్న నెపంతో నిధుల్ని నిలిపివేయడం అభివృద్ధికి దూరమవుతున్న సూచనగా చెప్పవచ్చు. ఇదే సమయంలో చంద్రబాబు కూడా జగన్పై కుటుంబ పాలన, ఆస్తుల దుర్వినియోగం, నియంతృత్వ ధోరణి వంటి ఆరోపణలతో విస్తృత ప్రచారం చేస్తు న్నారు. ఇరు పార్టీలూ పరస్పరం విమర్శల్లో లీనమవ్వడంతో ప్రజలకు అవస రమైన విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి అంశాలు నిర్లక్ష్యానికి గురవు తున్నాయి. పెట్టుబడులు తగ్గిపోవడం, యువత నిరాశలో పడిపోవడం, వ్యవసాయ రంగంలో సంక్షోభం, ఇవన్నీ ఈ రాజకీయ తీరునే ప్రతిఫలిస్తున్నాయి.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కెసిఆర్ కుటుంబంపై వివిధ దర్యాప్తులు ప్రారంభమయ్యాయి. కవితపై ఢిల్లీ లిక్కర్ స్కాంలో సీబీఐ, ఈడీ విచారణలు కొనసాగుతున్నాయి. హరీష్ రావు రాజకీయంగా వెనక్కి వెళ్లినట్టుగా కనిపిస్తున్న వేళ, కెటిఆర్ మాత్రం పార్టీకి వ్యూహాలు రూపొందించే పనిలో ఉన్నారు. అయినా, పార్టీ గెలుపుపైనే దృష్టి ఉండటంతో అభివృద్ధికి ప్రాధాన్యత లేకపోవడం స్పష్టంగా తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్లో రాజధాని అంశం కూడా రాజకీయ ప్రతీకార ధోరణికి నిదర్శనంగా మారింది. టీడీపీ హయాంలో చేపట్టిన అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానుల మోడల్కి జగన్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం, ఇది ప్రజల ప్రయోజనాల కోసం కాదని, చంద్రబాబును బలహీనపరచే యత్నమని అనేక విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితులు ప్రజల్లో రాజకీయ వ్యవస్థపై విశ్వాసాన్ని తగ్గిస్తున్నాయి. ప్రజలు అభివృద్ధి, ఉపాధి, విద్య, వ్యవసాయాభివృద్ధి వంటి అంశాలపై ఆశలతో ఉన్నప్పటికీ, నాయకులు రాజకీయ ప్రత్యర్థులను ఓడించడంపైనే శ్రద్ధ పెడుతున్నారు. దీని ప్రభావంగా రాబోయే తరాలకు కూడా అభివృద్ధి అవకాశాలు తగ్గిపోతున్నాయి.

ప్రతిపక్షంపై ప్రతీకార చర్యలు తీసుకోవడం ఒక రాజకీయ పద్ధతిగా మారినప్పటికీ, ప్రజాస్వామ్యంలో ఇది అనర్థాలకు దారితీసే ప్రక్రియ. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదవీకాలంలో ప్రతిపక్షాలను బలహీనపరిచే ప్రయత్నాల్లో ఉండగా, ఇప్పుడు అదే పద్ధతిని కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తోంది. ప్రభుత్వం మారినా, పాలనా దృక్పథం మారడం లేదు. హరీష్ రావు, కేటీఆర్, కవితలపై విచారణలు, కేసుల నమోదు, దర్యాప్తులు ఇవన్నీ నిజంగా అవినీతిని అంతం చేయడానికేనా లేదా రాజకీయంగా దుర్వినియోగం చేయడానికేనా అన్న అనుమానాలు ప్రజల్లో పెరిగిపోతున్నాయి. ఇటువంటి దోపిడీ రాజకీయాలు ప్రజలను అభివృద్ధి మీద కన్నా వేరే విషయాల మీద దృష్టి పెట్టేలా చేస్తున్నాయి. ఉపాధి

> **తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం రాజకీయాలు ప్రజల అభివృద్ధి కన్నా ప్రతీకార ధోరణిపై ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమవుతోంది.**
> **ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాన రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ, కేసులు నమోదు చేయిస్తూ, రాజకీయంగా ఎదురుదెబ్బ ఇచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమవు తున్నారు. దీని ప్రభావం వల్ల ప్రజల ప్రాథమిక అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలు పక్కనపడుతున్నాయి.**

అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. రైతులకు వ్యవసాయ బీమా, గింజలు కొనుగోలు, నెత్తిన కరెంటు బిల్లు భారం వంటి సమస్యలుతెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రస్తుతం రాజకీయాలు ప్రజల అభివృద్ధి కన్నా ప్రతీకార ధోరణిపై ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయన్న అభిప్రాయం విస్తృతంగా వ్యక్తమవుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాన రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ, కేసులు నమోదు చేయిస్తూ, రాజకీయంగా ఎదురుదెబ్బ ఇచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమవు తున్నారు. దీని ప్రభావం వల్ల ప్రజల ప్రాథమిక అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలు పక్కనపడుతున్నాయి. ఉన్నాయి. కానీ అధికార పార్టీలు, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు ఎత్తిపోతలతో, మాటల యుద్ధంతో, కేసుల రాజకీయంతో కాలం గడుపుతున్నాయి.

ఇటు ఆంధ్రప్రదేశ్లోనూ పరిస్థితి భిన్నంగా లేదు. జగన్ ప్రభుత్వం ప్రతి పక్షమైన టీడీపీకి ఎదురుగానే కాదు, ప్రజలకు నష్టం కలిగించే విధంగా ప్రాజెక్టులు ఆపివేసింది. ఉదాహరణకి, అమరావతి రాజధాని ప్రణాళికను పూర్తిగా విరమించడం వల్ల, వందలాది రైతులు భూములు ఇచ్చిన తర్వాత నష్టం ఎదుర్కొన్నారు. రాజధానిపై స్పష్టత లేక అభివృద్ధి నిలిచిపోయింది. పోలవరం వంటి జాతీయ ప్రాజెక్టు కూడా రాజకీయ తగాదాల పాలైంది. కేంద్రంతో సన్నిహిత సంబంధాలు లేకపోవడం వల్ల నిధుల విడుదల ఆలస్యం అవుతోంది. ప్రజల అభివృద్ధిపై దృష్టి పెట్టే బదులు రాజకీయ వ్యతిరేకులపై కక్ష సాధించడమే నేటి పాలకుల లక్ష్యంగా మారింది.

ఈ విధంగా ఇద్దరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య అభివృద్ధికి బదులుగా ప్రతీకార రాజకీయాలు నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యా వ్యవస్థకు మార్పులు, పరిశ్రమల స్థాపన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలు పూర్తి ఉల్లంఘనకు గురవుతున్నాయి. దీని వల్ల ప్రజలలో నిరాశ పెరుగుతుంది. బహుశా ఇది ఓటు వేయాలన్న ఉత్సాహానికే కాదు, ప్రజాస్వామ్యంపై ఉన్న నమ్మకానికే గండికొట్టే పరిస్థితికి దారితీస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం అధికారాన్ని సాధనం చేసుకుంటున్నారు. దీనివల్ల రాజకీయాలు ప్రజల అవసరాల్ని తీర్చే మార్గంగా కాకుండా, ఒకరిపై మరొకరు బలప్రయోగం చేసే యుద్ధరంగంగా మారిపోతున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విచారణలు చేపట్టింది. ప్రజలు నిజంగా అవినీతి జరిగిందా అనే విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు కానీ ప్రభుత్వ చర్యలు చూస్తే అది రాజకీయ ప్రయోజనాల కోణంలో ఉంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన అధికారంలోకి వచ్చిన తర్వాత, గత ప్రభుత్వ ప్రాజెక్టులపై ఒకవైపు విచారణలు కొనసాగిస్తూనే, తన రాజకీయ ప్రత్యర్థులను పోలీసు కేసుల్లో ఇరికించేందుకు ప్రతి అవకాశాన్ని వినియోగించుకున్నారు. చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిన ఘటన ఈ రాజకీయ ప్రతీకార ధోరణికి క్లిష్ట ఉదాహరణ. ఇదంతా చూస్తే ప్రజలు ప్రభుత్వాలను నమ్మేలా కాకుండా, రాజకీయాల పట్ల అసహనంతో నిండిపోతున్నారు.

ఈ తరహా పాలనలో ప్రభుత్వాలు తాత్కాలిక రాజకీయ లాభాల కోసం ప్రజలకు అవసరమైన పాలనను విస్మరిస్తున్నాయి. విద్యారంగం రోజు రోజుకు క్షీణిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఉపాధ్యాయ నియామకాల విషయంలో ఎటువంటి పటిష్ట విధానాలు ఉండటం లేదు. ఆరోగ్య రంగంలో బడ్జెట్ తక్కువగా ఉంది. ప్రభుత్వ దవాఖానల పరిస్థితి దిగజారిపోతోంది. వ్యవసాయం, నీటి పారుదల, ఖరీఫ్-రబీ సాగు పథకాలు అన్నీ రాజకీయ విమర్శల ముసుగులోనే ఎదురుగా వస్తున్నాయి కానీ అమలులో స్పష్టత లేదు.

ప్రజలు అభివృద్ధిని ఆశిస్తున్నారు, కానీ వారికీ అందుతున్నది మాత్రం మాటల తూటాలు. అధికారంలో ఉన్న పార్టీలు తమ స్వార్థ లబ్ధి కోసం తమ ప్రత్యర్థులను నాశనం చేయాలని భావిస్తున్నంత మాత్రాన, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపలేవు. ప్రజల సమస్యలు పరిష్కార మార్గాలు కావాలి కానీ దోషులు ఎవరో నిరూపించే రాజకీయ నాటకాలు కాదు.

ఇది ఒక ప్రమాదకరమైన దారిలోకి రాష్ట్రాలను నడిపిస్తోంది. సమాజంలో ద్వేష భావనలు పెరుగుతున్నాయి. ప్రజలు ప్రాంతెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ల రాజకీయ దృశ్యం గత పదేళ్ళలో పూర్తిగా ప్రతీకార రాజకీయాల వలయంలో చిక్కుకుని ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. కానీ ఇప్పటి వరకు కనిపిస్తున్న దృశ్యం చూస్తే, అధికారం ఒక దండయాత్రగా మారిపోయింది. ఎవరైతే అధికారంలోకి వస్తున్నారో, వారు గత ప్రభుత్వాన్ని తుడిచిపెట్టేసే ప్రయత్నాల్లో నిమగ్నమవుతున్నారు.

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును టార్గెట్ చేస్తూ విచారణలు, బీఆర్ఎస్ నేతలపై కేసులు, కేంద్ర సంస్థల జోక్యం , ఇవన్నీ ప్రజలకు అవసరమైన పాలనను మరుగున పెట్టి ప్రతీకార రాజకీయాలను ప్రాధాన్యంగా చూపిస్తున్నాయి. ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు అరెస్ట్, టీడీపీ నేతలపై ఎఫ్ఐఆర్లు, దాడులు వంటి ఘటనలు ప్రజల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయేలా చేస్తున్నాయి.

ప్రజల అభివృద్ధికి నడిపించే పథకాలు మొదలయ్యేలోపే రద్దు అవుతున్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చిందంటే, మునుపటి ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడం అనివార్యమైపోయింది. దాంతో ప్రజలకు కనీసంగా ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు, పరిశ్రమలు, విద్యా సంస్కరణలు, వైద్య సదుపాయాల వృద్ధి వంటి విషయాలు ఎటు పోతున్నాయో అర్థంకాక తలపట్టుకుంటున్నారు.

ప్రతీకార ధోరణి రాజకీయాల్లో భాగమైతే ప్రజాస్వామ్య పునాది నలిగిపో తుంది. ప్రతీ నాయకుడు తనవారిని కాపాడుకునేందుకు, ప్రత్యర్థులను అణిచివేయడానికే పాలనను వినియోగిస్తే, అది దేశాన్ని కాదు, రాష్ట్రాలను మాత్రమే కాదు, ప్రజల ఆశలను మట్టిపాలుచేస్తుంది.

తెలుగు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారు ,విద్యతో కూడిన జీవితం, మెరుగైన వైద్యం, శుభ్రమైన నీరు, సురక్షిత నివాసాలు, ఉపాధి అవకాశాలు, మహిళలకు సాధికారత, రైతులకు మద్దతు, యువ తకు అవకాశాలు. కానీ ఈ లక్ష్యాల బదులు వారికి వస్తున్నది మాటల యుద్ధం, కేసుల జాబితా, అరెస్టు ప్రహసనం, ప్రచార రాజకీయాలు. ఇది ప్రజాస్వామ్య విజయంగా కాదు, ప్రజల వైఫల్యంగా చూడాలి.

కాబట్టి ఇప్పుడు సమయం ఆసన్నమైంది. నాయకులు, పార్టీలకంటే ప్రజలు పెద్దవారు. వారి జీవితం మెరుగుపడటం అనేదే నిజమైన పాలన. రాజకీ య నాయకులు తమ ప్రతికూల భావజాలాన్ని విడిచిపెట్టి, సహజ భావంతో పరస్పర సహకారంతో అభివృద్ధి పథాన్ని చేపట్టాలి. ఎన్నికలపై దృష్టి పెట్టకుండా, పథకాలపై దృష్టి పెట్టాలి. విభజనపై కాక, సమగ్రతపై దృష్టి పెట్టాలి. ప్రజల అభివృద్ధికి అవసరమైన సమయం, శక్తి, వనరులు, మేధస్సు అన్నీ రాజకీయ స్వార్థాలకు కాకుండా ప్రజల జీవితాలలో వెలుగులు నింపే దిశగా వినియోగించాలి. లేకపోతే ఈ రాష్ట్రాలు మరో దశాబ్దంపాటు అదే చక్రంలో తిరుగుతూ అభివృద్ధిని కోల్పోతాయి. ఇప్పుడు కనీసం ఈ ప్రభావాన్ని గుర్తించి, ప్రజల అవసరాలకే ప్రభుత్వాలు ప్రతిఫలించాలి. నేర రాజకీయం, ప్రతీకార ధోరణి, కేసుల పరోక్ష పాలన అన్నీ మానేసి ం విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టే పాలనకు మారాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, నిజమైన అభివృద్ధి, నిజమైన సమగ్రత తెలుగు రాష్ట్రాలకు సిద్ధమవుతుంది.

ముగింపుగా చెప్పాలంటే, రాజకీయాలు ప్రజల కోసం ఉండాలి, వ్యక్తుల ప్రతీకార పథకాల కోసం కాదు. నాయకుల మాటల్లో కాదు, వారి చర్యల్లో ప్రజల పట్ల నిజమైన నిబద్ధత కనిపించాలి. కాలం మరుగున పడేలా కాక, కాలాన్ని జయించేలా పాలన ఉండాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. అప్పుడే తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు వెలుగుల బాట పడుతుంది.

ప్రాంతీయ, కుల, పార్టీ ప్రాతిపదికలపై విభజితమవుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మరియు సమగ్ర అభివృద్ధికి తీవ్రమైన ముప్పుగా మారుతోంది. రాజకీయాల్లో ఉన్నవారు దీనిని గుర్తించి తక్షణమే మారాలి. లేకపోతే ఈ విధానాలు ప్రజల్లో తిరుగుబాటుకు దారితీస్తాయి. విరోధాలు తీవ్రతరమవుతాయి.

# ప్రపంచ శాంతిని రక్షించలేని యూ.ఎన్.ఓ

- యుద్దాలతో పలు దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘనలు
- యుద్ధాల కు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయం
- స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయిల్ బాంబులతో ధ్వంసం
- మృత్యువాత పడుతున్న వేలాది సైనికులు, సామాన్య పౌరులు మహిళలు, పిల్లలు, వృద్ధులు
- మయన్మార్లో సహాయాన్ని తగ్గించిన యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యూఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనడినాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ఇజ్రాయెల్-గాజా (పాలస్తీనా) సంఘర్షణలు మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే. వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికా నే. ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు,గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు , అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు,రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువ నీడ లేకుండా పోయింది. ప్రాణ భయంతో వృద్ధులు, స్త్రీలు,పోసి పిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయిల్ బాంబులతో ధ్వంసం అయ్యాయి. ఈ ఇజ్రాయిల్ కరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులు కట్టుకుని,చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్య దేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయిల్ సైన్యం రాక్షసత్వంతో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి , స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి.

**ఐక్యరాష్ట్రాల సంస్థ బలహీనత:** ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్యసమితి సంస్థ నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యూఎన్. హెచ్. ఆర్ .సీ.) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ (యూఎన్. ఆర్. డబ్ల్యూ. ఏ.) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యూఎన్ యొక్క మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్లో సహాయాన్ని తగ్గించవలసి వచ్చింది.

భద్రతా మండలిలో, అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్లో, బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ, అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ యొక్క శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు పై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా తన వీటో పవర్ తో అడ్డుకుంటుంది.

**ఉక్రెయిన్-రష్యా యుద్ధం:** ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో, ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్కు సైనిక సహాయాన్ని నిలిపివేసి, రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో, అమెరికా రష్యాతో రియాద్లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ యొక్క భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీ చేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి, మరియు నాటో యొక్క భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరాను మరియు ఆహార భద్రతను దెబ్బతీసింది.

**ఇజ్రాయెల్-గాజా సంఘర్షణ:** గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్కు అనుకూలంగా మరియు పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను “మధ్యధరా రివియెరా”గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్ మరియు జోర్డాన్కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు, దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండించింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్ మరియు జోర్డాన్తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552 మంది పౌరులు మరణించారు, 111,629 మంది గాయపడ్డారు, చాలా మంది మహిళలు మరియు పిల్లలు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు.

**పర్యావరణ ప్రభావం:** ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి, 92 శాతం గృహాలు మరి యు 88శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది.

చివరిగా... ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి మరియు స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా యొక్క ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, మరియు ఇజ్రాయెల్కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ యొక్క ఆదర్శాలు మరియు లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్య దేశాలు సమిష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతి కోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి, లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.

## 'జీఎస్టీ రిజిస్ట్రేషన్ లో అవినీతి' స్పందించిన నిర్మలా సీతారామన్



జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి జరుగుతోందంటూ వచ్చిన సోషల్మీడియా పోస్ట్పై కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ స్పందించారు. జీఎస్టీ నంబర్ను పొందేందుకు తాను 'అవినీతికి' పాల్ప డబోతున్నానంటూ ఓ వ్యక్తి చేసిన పోస్ట్ వైరల్గా మారిన నేపథ్యంలో ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందిచాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. అంతకుముందు కేంద్ర పరోక్ష పన్నుల బోర్డు కూడా  కూడా తన స్పందన తెలియజేసింది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ గురించి వినోద్ గుప్తా అనే వ్యక్తి లింక్డిన్లో ఓ పోస్ట్ పెట్టారు. తన భార్య, కుమార్తె కలిసి నెలకొల్పిన సంస్థకు జీఎస్టీ నంబర్ కోసం తాను దరఖాస్తు చేశానని, 20 రోజులు దాటినా నంబర్ రాలేదని ఆరోపించారు. అభ్యంతరాలు వస్తున్నా జీఎస్టీ నంబర్ రాలేదని తెలిపారు. జీఎస్టీ నంబర్ పొందడం కోసం తాను లంచం ఇవ్వనున్నట్లు తన పోస్టో పేర్కొన్నారు. ట్యాక్స్ నిపుణులు అభిషేక్ రాజారామ్ ఈ అంశంపై ఎక్స్ వేదికగా స్పందించారు. వినోద్ గుప్తా పోస్ట్ స్క్రీన్ షాట్ను కోట్ చేస్తూ.. జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవినీతి గురించి సీబీఐసీకి తెలీడం లేదని పేర్కొన్నారు. ఉన్నతస్థాయి ఉద్యోగులే జోక్యం చేసుకుని దేశంలోని ఈ అవినీతి నుంచి కాపాడాలంటూ పోస్ట్ పెట్టారు. సీబీఐసీని ట్యాగ్ చేశారు. దీంతో పరోక్ష పన్నుల బోర్డు సత్వరమే స్పందించి వివరణ ఇచ్చింది.గుప్తా దరఖాస్తు మే 26న ఫైల్ చేశారని, ఇది ఢిల్లీ స్టేట్ జీఎస్టీకి అసైన్ చేశారని పేర్కొంది. అయితే రెంట్ అగ్రిమెంట్పై సంతకం చేసిన వ్యక్తికి సంబంధించిన వివరాలను పూర్తిగా పేర్కొనకపోవడంతో దరఖాస్తు పెండింగ్లో ఉందని తెలిపింది. . ఈ పోస్ట్పై నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పన్ను చెల్లింపుదారులకు సేవలందించడంతో పాటు వారిని నమ్మకాన్ని చూరగొనడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించడంతో పాటు తక్షణమే స్పందించాలని సూచించారు

'అపర్ణ మూన్స్టోన్'లో అపర్ణ కన్స్ట్రక్షన్స్

## రూ. 2525 కోట్లు పెట్టుబడి



హైదరాబాద్, 31 మే 2025: దక్షిణ భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్లలో ఒకటైన అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్లోని గోపన్పల్లి-గచ్చిబౌలి రహదారి వద్ద ఉన్న దాని ప్రతిష్టాత్మక ఇంటిగ్రేటెడ్టౌన్షిప్ అయిన అపర్ణ దక్కన్ టౌన్లో ప్రీమియం రెసిడెన్షియల్ ఎన్క్లేవ్ అపర్ణ మూన్స్టోన్ను ప్రారంభించినట్లు వెల్లడించింది. రూ. 2525 కోట్ల పెట్టుబడి అంచనాతో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్, హైదరాబాద్ యొక్క అభివృద్ధి చెందుతున్న నగర జనాభాకు అనుగుణంగా అత్యాధునిక, పర్యావరణ అనుకూల మరియు విలాసవంతమైన జీవన శైలి అనుభవాలను అందించడంలో కంపెనీ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కిచెబుతుంది.

అపర్ణ మూన్స్టోన్ అనేది ఆలోచనాత్మకంగా రూపొందించబడిన గేటెడ్ కమ్యూనిటీ, ఇది %+%౦44 అంతస్తులతో ఎనిమిది సొగసైన హై-రైజ్ టవర్లను కలిగి ఉంటుంది, మొత్తం 2088 విలాసవంతమైన అపార్ట్మెంట్లను అందిస్తుంది. 22.28 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్లో 2166 నుండి 3140 చదరపు అడుగుల వరకు విస్తరించి ఉన్న విశాలమైన 3 మరియు 4 %దీఎఖ% నివాసాలుఉంటాయి , సౌకర్యం మరియు అధునాతనతరెండింటినీ కోరుకునే సమకాలీన గృహయజమానుల ఆకాంక్షలను తీర్చడానికి ఇవి రూపొందించబడ్డాయి.

ఈ ప్రారంభంపై తన అభిప్రాయాలను పంచుకున్న, అపర్ణ కన్స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రపంచ ఆర్థిక , ఆవిష్కరణ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. ఇది విలాసవంతమైన జీవనం వైపు పరివర్తనకు ప్రేరణనిస్తోంది. నాణ్యత , ఆవిష్కరణలతో కూడిన వారసత్వంతో ఆధునిక వినియోగదారుల మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ప్రాజెక్టులను నిర్వహించడానికి చక్కటి స్థానంలో అపర్ణ కన్స్ట్రక్షన్స్ ఉంది. సౌకర్యం, అనుసంధానిత , పర్యావరణ పరిరక్షణ మరియు సమాజాన్ని సజావుగా మిళితం చేసే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న జీవన ప్రదేశాలను సృష్టించాలనే మా లక్ష్యంలో మరొక ముందడుగుగా అపర్ణ మూన్స్టోన్ ప్రారంభం నిలుస్తుంది " అని అన్నారు.

పొగాకు రహిత ప్రపంచం కోరుతూ

## హెచ్ సిజి జోంబీ వాక్




ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా, పొగాకు వ్యసనం వల్ల కలిగే వినాశకరమైన ఫలితాలపై అవగాహన కల్పించడానికి, విజయవాడలోని హెచ్సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్, ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ దంత వైద్యులు మరియు విద్యార్థుల సహకారంతో, ప్రభుత్వ దంత కళాశాల సమీపంలో "జోంబీ వాక్: పొగాకు మిమ్మల్ని వాకింగ్ డెడ్గా మారుస్తుంది" అనే ప్రత్యేక ప్రజా అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది. మానవ శరీరంపై పొగాకు  నెమ్మదిగా, విధ్వంసక ప్రభావాలను సూచించడానికి, పాల్గొనేవారు కుళ్ళిపోతున్న "జాంబీస్" వలె దుస్తులు ధరించారు. నాటకీకరణ ప్రభావవంతమైన సందేశాన్ని అందించింది: పొగాకు తక్షణమే చంపదు - ఇది కాలక్రమేణా శరీరం లోపల నుండి కుళ్ళిపోయేలా చేస్తుంది. కొంతమంది పాల్గొనేవారు వారి దుస్తులు మరియు వస్తువు లపై పెయింట్ చేసిన సందేశాలను కలిగి ఉన్నారు, "నేను చిన్న వయస్సులోనే చనిపోయాను. ధన్యవాదాలు, పొగాకు" మరియు "ధూమపానం నన్ను త్వరగా చంపలేదు - అది నన్ను నెమ్మదిగా కుళ్ళిపోయేలా చేసింది" వంటి పంక్తులను ప్రతిధ్వనిస్తుంది.లిలి "నిజమైన భయానకమా? పొగాకు వ్యసనం" మరియు "రోజుకు 15 సిగరెట్లు ఇలాగే ఉంటాయి" వంటి పదబంధాలను ఇతరులు కలిగి ఉన్నారుబీ చూపరులు మరియు బాటసారుల దృష్టిని ఆకర్షించే బలమైన దృశ్య సంకేతాలను పంపడం, వారిని వారి ట్రాక్లలో ఆపి, సందేశాల తీవ్రతను గ్రహించేలా చేసింది.

విజయవాడలోని హెచ్ సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ యువ కిషోర్ టెర్లి ఇలా అన్నారు: "ఈ చొరవ ప్రజా నిశ్చితార్థం ద్వారా క్యాన్సర్ నివారణపై హెచ్ సిజి  నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది. జోంబీ వాక్ వంటి సృజనాత్మక వ్యక్తీకరణలను ఉపయోగించి, మేము సమాజంతో లోతైన స్థాయిలో కనెక్ట్ అవ్వగలుగుతున్నాము మరియు పొగాకు మానేయడం అవసరం మాత్రమే కాదు, అత్యవసరం అనే ఆవశ్యకతను అమలు చేయగలము. హెచ్ సిజి  వద్ద మేము వారి పొగాకు రహిత ప్రయాణంలో ప్రతి అడుగులోనూ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము." అన్నారు.

## ఏఐ-ఆధారిత వర్క్ స్పేస్ లు



ఏఐ-మరియు ఆటోమేషన్ కార్యాలయాన్ని పునర్నిర్మిస్తున్నాయి, కొత్త స్థాయిల సామర్థ్యం మరియు సహకారాన్ని అన్లాక్ చేస్తున్నాయి. సిఐఓ ఫోరం ఆఫ్ హైదరాబాద్, సిరీష్ చంద్ర వుంగల్ నేతృత్వంలో - ఐటి - విమ్తా ల్యాబ్స్ ఒమినిస్సా మరియుఆర్సివి ఆవిష్కరణల ద్వారాఏఐఆధారిత వర్క్స్పేస్లలో పురోగతిని అనుభవించడానికి సమావేశమైంది. ఏఐఆధారిత వర్క్స్పేస్ ప్లాట్ఫామ్ సంస్థలు మరియు వారి ప్రజలు అభివృద్ధి చెందడానికి ఎలా సహాయపడుతుందో మేము వెల్లడిస్తున్నాము.యూనిఫైడ్ ఎండ్పాయింట్ మేనేజ్మెంట్, వర్చువల్ యాప్లు మరియు డెస్క్టాప్లు, డిజిటల్ ఎంప్లాయీ ఎక్స్పీరియన్స్ మరియుసెక్యూరిటీ - కంప్లైయన్స్ వంటి పరిశ్రమ-ప్రముఖ పరిష్కారాలలో పని పనిచేసే విధానాన్ని ఓమ్నిస్సా మారుస్తోంది.భారతదేశంలో రూపొందించబడిన మరియు తయారు చేయబడిన ఏఐఆధారిత వర్క్స్పేస్ కోసం ఆర్సివి  ఇన్నోవేషన్స్ వామనిట్-బ్రాండెడ్ హార్డ్వేర్ బిల్డింగ్ బ్లాక్లను ప్రదర్శిస్తోంది.ఎడ్జ్ఎలైట్ జిపియు -ఎనేబుల్డ్ సర్వర్ ఉపకరణాలుసిఏ డిలోట్ - జిపియు -ఎనేబుల్డ్ ఏఐరెడీ డెస్క్టాప్ వర్క్స్టేషన్లుథిన్క్లయింట్ - రగ్డ్, పాసివ్గా కూల్డ్ మల్టీ-మానిటర్ విడిఐ ఎండ్పాయింట్కౌశిక్ ఛటర్జీ (కంట్రీ హెడ్ - సేల్స్, ) "ట్రాన్స్ఫార్మింగ్ వర్క్ విత్ ఇన్నోవేషన్" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఆధునిక వర్క్స్పేస్లలో ప్రపంచ ధోరణులు మరియు ఏఐ-ప్రాముఖ్యతను ఆయన లోతుగా పరిశీలించారు.ఉమేష్ గోయల్ ఏఐ-టెక్నాలజీలో పురోగతితో ఎండ్-యూజర్ అనుభవాన్ని  ఓమ్నిస్సా ఎలా పునర్నిర్వచిస్తుందో వివరించారు.రామకరణ్ రుద్రవరం సిఈఓ, ఆర్ సివి, ఇన్నోవేషన్స్) ఏఐఆధారిత వర్క్స్పేస్లపైఇఐఓలు ఎదుర్కొంటున్న కీలక ప్రశ్నలపై ఫైర్సైడ్ చాట్ నిర్వహించారు, వీటిలో:1) భవిష్యత్తులో కార్యాలయాలు ఎలా ఉండాలి? ఏఐఎనేబుల్డ్ విడిఐ కి మార్పు ఉంటుందా. ఇది ఆలస్యమైన వర్క్స్టేషన్/ల్యాప్టాప్ రిఫ్రెష్ సైకిల్కు దారితీస్తుందా?

## రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లు!




హైదరాబాద్,: దేశంలోని ప్రముఖ సహజ ఆరోగ్యం, ఆయుర్వేద ఉత్పత్తుల కంపెనీ డాబర్ ఇండియా వారికి చెందిన.. భారతదేశంలో నెం.1 ప్యాకేజ్డ్ పళ్ల రసాలు, పానీయాల బ్రాండ్ అయిన రియల్ సంస్థ తన సరికొత్త ప్రచారాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. "రియల్ యాక్టివ్ కొబ్బరి నీళ్లతో ఎప్పుడూ రియల్గా ఉండండి" అంటూ బాలీవుడ్ ప్రముఖ నటుడు సిద్ధార్థ మల్హోత్రా ఈ ప్రచారంలో పాల్గొన్నారు. 5 క్యూబుల పంచదార ఉండే కూల్ డ్రింకుల బదులు రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లు, అందులోనూ పంచదార లేకుండా శరీరాన్ని పూర్తి ఆరోగ్యకరంగా ఉంచే పానీయాలు తాగాలని చెబుతున్నారు.

ఎప్పుడూ ఆరోగ్యరమైన జీవనశైలి పాటిస్తూ, తన నిజ జీవితంలో ఎప్పుడూ రియల్గా ఉండాలనే తత్వాన్ని పాటించే సిద్ధార్థ మల్హోత్రాయే ఈ ప్రచారంలో ప్రధానపాత్రధారి. అందుకే ఆయన "రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లతో ఎప్పుడూ రియల్గా ఉండండి" ప్రచారానికి సరైన వ్యక్తి. ఈప్రచారాన్ని డిజిటల్ ప్లాట్ఫారాలు, టీవీ, ఇతర మీడియా ఛానళ్లలో కొనసాగిస్తారు. తద్వారా రియల్ ఎంపికలతో రియల్ మార్పు వస్తుందన్న సందేశాన్ని అందిస్తారు.

ఈ సందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ మయాంక్ కుమార్ మాట్లాడుతూ,"ఇటీవలి కాలంలో వినియోగదారులు పూర్తిగా ఆరోగ్యంపై దృష్టిపెడు తున్నారు. అయితే, పానీయాల విభాగంలో మాత్రం ఇంకా ప్రత్యామ్నాయాలు అంతగా లేవు. పంచదార బాగా ఎక్కువగా ఉండే కార్బొనేటెడ్ సాఫ్ట్ డ్రింకులకే ఇప్పటికీ ఎక్కువ ఆదరణ ఉంది. ఇప్పుడు దాన్ని రియల్గా ఉంచండి అనే ప్రచారంతో మేం ఆరోగ్యకరమైన పానీయాలను అందించడం ద్వారా ఈ అంతరాన్ని పూడ్చాలనుకుంటున్నాం. రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లు అందరికీ సరైన ఎంపిక అవుతాయి. మంచి ఫిట్నెస్, సరైన జీవనశైలి అలవాట్లకు పెట్టింది పేరైన బాలీవుడ్ నటుడు సిద్ధార్థ మల్హోత్రాతో భాగస్వామ్యం మాకు ఎంతో ఉత్తేజాన్ని ఇస్తోంది. మా ఈ చొరవకు ఆయన సరిగ్గా సరిపోతారు" అని చెప్పారు.

బాలీవుడ్ నటుడు సిద్ధార్థ మల్హోత్రా మాట్లాడుతూ, "నా ఫిట్నెస్ ప్రయాణంలో నేను ఒక విషయం తెలుసుకున్నాను. ఆరోగ్యంగా ఉండడం అంటే ఎప్పుడూ నిరంతరం, చిన్న చిన్న రోజువారీ అలవాట్లను బట్టే ఉంటుంది. నేనెప్పుడూ అన్నింటినీ రియల్గానే ఉంచాలనుకుంటాను. నేను శిక్షణ తీసుకునే విధానమైనా, నేను ఎప్పుడూ తాజాగా ఉండాలన్నా, చివరకు నా సోషల్ మీడియా బయో విషయంలో అయినా అలాగే ఉంటాను. అందుకే నాకు రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లతో అనుబంధం అంటే ఒక సహజమైన విషయంలా అనిపించింది. ఇది చాలా సాధారణమైనది, స్వచ్ఛమైనది, నా రోజువారీ కార్యకలాపాలకు సరిగ్గా సరిపోతుంది" అని తెలిపారు.

## హొండా మోటార్ సైకిల్ రోడ్ సేఫ్టీ అవగాహన

దేశంలో సురక్షితమైన రహదారులు మరియు బాధ్యతాయుతమైన రైడింగ్ ప్రవర్తనను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో, హోండా మోటార్సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) ఆంధ్రప్రదేశ్లోని కడపలో రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ (కడప, యేర్రగుంట్ల), మరియు మైనారిటీల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఐటీఐ (కడప)ల నుండి 2400 మందికిపైగా విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ క్యాంపెయిన్లో భాగంగా పాల్గొనేవారిలో రోడ్ సేఫ్టీ పట్ల ముందు జాగ్రత్తగా వ్యవహరించే దృక్పథాన్ని పెంపొందించేందుకు విద్యా మరియు అనుభవాల ద్వారా అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉంది. ప్రవర్తనా మార్పు దిశగా ముందడుగు వేసేలా రూపొందించిన ఈ కార్యక్రమం, రహదారి భద్రతకు సంబంధించిన ప్రాథమిక అంశాలను ఆకర్షణీయంగా, అనుభూతి పరంగా తెలియజేసింది.

రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 2022 ఏడాది గణాంకాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్లో మొత్తం 21,249 రోడ్డు ప్రమాదాలు, 8,293 మరణాలు మరియు 21,340 గాయాల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ గణాంకాలు రోడ్లపై నిర్లక్ష్యానికి సంబంధించిన ప్రమాదాలను మాత్రమే కాదు, అవగాహన కార్యక్రమాల ఆవశ్యకతను కూడా స్పష్టంగా చూపుతున్నాయి.

ఈ నేపథ్యంలో కడపలోని కార్యక్రమం ముఖ్యంగా యువ విద్యార్థులలో సురక్షిత రైడింగ్ అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించబడింది. ఇందులో రైడింగ్ సేఫ్టీ థియరీ, హెల్మెట్ వినియోగంపై అవగాహన, స్టాటిక్ డెమోన్స్ట్రేషన్లు, ఆటలు మరియు క్విజ్లు వంటి అనేక ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. ట్రాఫిక్ సైగ్నల్స్ అర్థం చేసుకోవడం నుండి చిన్నచిన్న ప్రవర్తనా మార్పులు పెద్ద ప్రభావం కలిగించగలవని నేర్పేంత వరకూ, సెషన్లు అన్ని వయసుల వారికి సరిపోయేలా



రూపొందించబడ్డాయి.

దేశవ్యాప్తంగా హెచ్ఎంఎస్ఐ నిర్వహిస్తున్న ఇటువంటి అవగాహన కార్యక్రమాల లక్ష్యం %-% భవిష్యత్తు రైడర్లలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను కల్పించడం, సరైన నిర్ణయాలను తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం. పాఠశాలలు, కళాశాలలతో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతూ సామాజిక అవగాహనను మరింత విస్తరించడంలో సహకరిస్తున్నాయి.

## హ్యుందాయ్ మోటార్ బ్రాండ్ అంబాసిడర్ గా పంకజ్ త్రిపాఠి

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్  తన కొత్త బ్రాండ్ అంబాసిడర్ గా ప్రఖ్యాత నటుడు పంకజ్ త్రిపాఠిని ప్రకటించడం గర్వంగా ఉంది. బహుముఖ ప్రజ్ఞ మరియు స్థిరమైన ఆకర్షణకు పేరుగాంచిన పంకజ్ త్రిపాఠి, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్  విశ్వస ీయత, ప్రామాణికత మరియు భారతదేశ విభిన్న ప్రేక్షకులతో లోతైన సంబంధం యొక్క విలువలను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతీయ కస్టమర్లతో మరియు భారతదేశ స్ఫూర్తితో కదిలే క్రాఫ్ట్ అనుభవాలతో మరింత అర్థవంతంగా ప్రతిధ్వనిం చే హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది.

ఆవిష్కరణ మరియు నమ్మకం యొక్క వారసత్వంతో, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ చాలా కాలంగా భారతదేశంలో ఒక ఇంటి పేరుగా ఉంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్  కుటుంబంలో భాగంగా పంకజ్ త్రిపాఠిని చేర్చుకోవడం భారతదేశ ప్రజలతో దాని భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయాలనే బ్రాండ్ దృష్టికి అనుగుణంగా ఉంటుంది, అదే సమయంలో స్టార్ పవర్ను కూడా జోడిస్తుంది. ఈ అనుబంధంతో, , హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఇప్పటికే దిగ్గజ వ్యక్తులను కలిగి ఉన్న దాని అంబాసిడర్ శ్రేణిని మరింత బలపరుస్తుంది.

కొత్త ఉత్తేజకరమైన భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్  తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ లో, మేము పురోగతి మరియు ప్రేరణ కథలను జరుపుకుంటాము. పంకజ్ త్రిపాఠిని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్  కుటుంబానికి స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. అతని పునాది వేసిన వ్యక్తిత్వం, అసాధారణ ప్రతిభ మరియు విస్తృత ఆకర్షణ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్  విలువలతో మరియు 'మానవత్వానికి పురోగతి' అనే మా




దార్శనికతతో ప్రతిధ్వనిస్తాయి. కలిసి, భారతదేశం అంతటా మా విభిన్న కస్టమర్ బేస్తో లోతైన భావోద్వేగ సంబంధాలను పెంచుకోవడమే మా లక్ష్యం." అన్నారు ప్రఖ్యాత నటుడు  పంకజ్ త్రిపాఠి మాట్లాడుతూ, "హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్తో అనుబంధం ఏర్పరచుకోవడం గౌరవంగా ఉంది, ఇది చాలా కాలంగా నమ్మకం, ఆవిష్కరణ మరియు కస్టమర్-ముందు విధానం కోసం నిలుస్తున్న బ్రాండ్. నా మొదటి కారు హ్యుందాయ్, మరియు సంవత్సరాలుగా, ఆ సంబంధం నిజంగా వ్యక్తిగతమైనదిగా పెరిగింది. సరళత, నిజాయితీ మరియు ఒకరి మూలాలకు నిజాయితీగా ఉండటం పట్ల లోతుగా విలువ ఇచ్చే వ్యక్తిగా, నేను హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ నైతికతతో సహజమైన అమరికను కనుగొన్నాను. ఈ భాగస్వామ్యం కోసం నేను ఎదురు చూస్తున్నాను, ఇక్కడ మనం దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలతో కలిసి కనెక్ట్ అవ్వగలము - సాంకేతికత ద్వారా మాత్రమే కాదు, భాగస్వామ్య కథలు మరియు విలువల ద్వారా." అని వివరించారు.

## అందుబాటులోకి మింత్రా ఈఓఆర్ఎస్ 22వ ఎడిషన్

భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులకు గమ్యస్థానాలలో ఒకటైన మింత్రా, జూన్ 12 వరకు తన ఫ్లాగ్షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్  22వ ఎడిషన్ను కొనసాగిస్తోంది. ఫ్యాషన్ ప్రియులు అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఈ షాపింగ్ ఈవెంట్ దేశవ్యాప్తంగా ఫ్యాషన్, సౌందర్య ప్రియులను ఆకట్టుకుంటోంది. మెట్రో, భారీ నగరాల నుంచి (టైర్ 1, టైర్ 2), అభివృద్ధి చెందుతున్న నగరాలకు చెందిన కొనుగోలుదారులు అంతర్జాతీయ, దేశీయ మరియు స్వదేశీ బ్రాండ్లతో సహా 10,000 కన్నా ఎక్కువ బ్రాండ్ల నుంచి 4 మిలియన్లకు పైగా స్టైళ్లలో విస్తృత ఎంపికను అన్వేషించుకునేందుకు మింత్రా అవకాశం కల్పిస్తోంది. ప్రతి ఒక్కరి అభిరుచి, ట్రెండ్కు అనుగుణంగా ఈ సీజన్లో వారికి కావలసిన అత్యంత స్టైలిష్ ఎంపికలతో, వారి వార్డ్రోబ్లు, బ్యూటీ షెల్ఫ్లను భర్తీ చేసుకోవాలని కోరుకుంటున్న వారికి వారికి ఇది చివరి గమ్యస్థానం.ఈ ఏడాది ఫ్లాగ్షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్  సమయంలో వినియోగదారులను ఆకట్టుకునే విభాగాల్లో పురుషుల క్యాజువల్ వేర్, పురుషుల మరియు మహిళల ఎథినిక్ వేర్, మహిళల వెస్ట్రన్ వేర్, బ్యూటీ అండ్ పర్సనల్ కేర్, వాచీలు, వేరబుల్స్, ఉపకరణాలు, ప్రయాణ అవసరాలు, స్పోర్ట్స్ ఫుట్వేర్, పిల్లల దుస్తులు మరియు వివాహ సేకరణలు ఉన్నాయి. లెవీస్, నైక్, అడిడాస్, హెచ్%ఊ%ఎం, మాంగో,




లోరియల్, లాక్మే, లిబాస్, డెకాథ్లాన్, న్యూ బ్యాలెన్స్, క్రోక్స్, యుఎస్ పోలో అసోసియేషన్, ప్యూమా మరియు రేర్ రాబిట్ వంటి అనేక ప్రముఖ బ్రాండ్లు అధిక ఆకర్షణను పొందుతాయని భావిస్తున్నారు. బ్రీజీ సిల్హౌట్ల నుంచి శక్తివంతమైన స్టేట్మెంట్ పీస్ల వరకు, ఈ కలెక్షన్లు ప్రతి సందర్భం, మూడ్ అలాగే, వ్యక్తిగత శైలికి అనుగుణంగా ఏదో ఒకటి అందిస్తాయి.

22వ ఎడిషన్ గురించి మింత్రా రెవెన్యూ అండ్ గ్రోత్ హెడ్ భరత్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి ఫ్లాగ్షిప్ ఎండ్ ఆఫ్ రీజన్ సేల్  ఎడిషన్ భారతదేశం షాపింగ్ చేసే విధానాన్ని పునర్నిర్వచించాలనే మింత్రా దార్శనికతకు నిదర్శనం. ఇది కేవలం ఒక ఈవెంట్ కన్నా ఎక్కువ. ఇది ఫ్యాషన్-ఫార్వర్డ్, అభివృద్ధి చెందుతున్న భారతదేశం స్ఫూర్తిని సంగ్రహించే సాంస్కృతిక క్షణం. ప్రతి ఎడిషన్ వినియోగదారులతో మా సంబంధాన్ని మరింతగా పెంచుతుంది. అభివృద్ధి చెందుతున్న బ్రాండ్లను శక్తివంతం చేస్తుంది. టెక్-నేతృత్వంలోని, లీనమయ్యే షాపింగ్ అనుభవాల సరిహద్దులను అధిగమిస్తోంది. ఈ ఎడిషన్తో, మేము విభిన్న వర్గాలలో 4 మిలియన్లకు పైగా స్టైళ్లను అందుబాటులోకి తీసుకువస్తూ, వినియోగదారులు ఫ్యాషన్ ద్వారా స్వీయ-వ్యక్తీకరణకు స్ఫూర్తినిస్తున్నాము" అని వివరించారు.

## వి-గార్డ్ ఇండస్ట్రీస్ సీఎస్ఆర్ ప్రాజెక్టులు

హైదరాబాద్, మే 31, 2025: ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఉపకరణాల రంగంలో అగ్రగామిగా ఉన్న వి-గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.23 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులు చేపట్టింది. విద్య, వైద్యం తదితర రంగాలపై ప్రధానంగా దృష్టిపెట్టి రెండు రాష్ట్రాల్లో కొన్నివేల మంది జీవితాలు బాగుచేయడమే లక్ష్యంగా కంపెనీ ఈ కార్యక్రమాలు చేపట్టింది.

తెలంగాణలో ఈ కంపెనీ చేపట్టిన ప్రధాన కార్యక్రమాల్లో నవదర్శన్ ఒకటి. మేధోపరమైన సమస్యలున్న పిల్లలకు సాధికారత కల్పించేందుకు దీన్ని ఉద్దేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని 10 స్పెషల్ స్కూళ్లలో ఉన్న 958 మంది పిల్లలకు విద్య, వృత్తి శిక్షణ, చికిత్స తదితరులకు వి-గార్డ్ సాయం చేసింది. దీంతోపాటు ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించింది. తద్వారా పిల్లలు ఎదిగి, నిలబడి, తమ శక్తి సామర్థ్యాలేంటో తెలుసుకుంటారు. ఇలాంటి పిల్లలు కూడా స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో తమ జీవితాల్లో ముందుకెళ్లాలన్న ఉద్దేశంతో ఒక పునాదిగా నవదర్శన్ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల కోసం ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా వి-గార్డ్ ఆధ్వర్యంలో చేపట్టారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు వనరులు కూడా పెంచడం ద్వారా విద్యార్థులకు మరింత అనుకూలంగా ఉండే అభ్యసన స్థలాలను అందించారు. మోతీఘనపూర్లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకు మూడు అదనపు తరగతి గదులు నిర్మించారు. దీంతో పాటు మోతీఘనపూర్లోని ప్రాథమికోన్నత పాఠశాలలో క్రీడా సదుపాయాలు కల్పించి, పలు రకాల అథ్లెటిక్ క్రీడల్లో విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.  చిన్నచెర్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సమూలంగా మార్చాల్సి వచ్చింది. అందులో భాగంగా స్టేజి నిర్మాణం, ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డుల ఏర్పాటు, ఫుట్ పాత్ల నిర్మాణం.. ఇవన్నీ కలిపి స్ఫూర్తిదాయకమైన విద్యా వాతావరణాన్ని అక్కడ ఏర్పాటుచేశారు.

బలహీనవర్గాలు ఉండే ప్రాంతాల్లో సరైన ఆరోగ్యసేవలు అందాల్సిన అవసరాన్ని వి-గార్డ్ గుర్తించింది. ఇందుకుగాను, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో గ్రామీణ ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. సాధారణంగా వైద్యసేవలు అందని ప్రజలకు ఈ శిబిరాల ద్వారా కీలకమైన వైద్య సేవలు అందాయి. 1400కి పైగా మందికి సమగ్ర ఆరోగ్య తనిఖీలు, వైద్య నిర్ధారణ సేవలు అందించారు. విజయవాడలోని ప్రభుత్వ దంతవైద్య కళాశాల ఆస్పత్రిలో గల ప్రోస్థోడాంటిక్స్ విభాగానికి ప్రత్యేకమైన పరికరాలు అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వాస్పత్రుల సపోర్ట్ ప్రాజెక్టును వి-గార్డ్ చేపట్టింది. తద్వారా.. అన్ని ప్రాంతాల్లోనూ అందరికీ వైద్యసేవలు అందాలన్న తన నిబద్ధతను మరింత బలోపేతం చేసింది.

ఈ కార్యక్రమాల గురించి డాక్టర్ రీనా మిథున్ చిట్టిలప్పిలి మాట్లాడుతూ, "అందరికీ సరైన విద్య, వైద్యం, సమాన అవకాశాలు అందాలన్నదే మా ఉద్దేశం. ఇవి వారందరికీ ప్రాథమిక హక్కుల లాంటివి. మా సీఎస్ఆర్ కార్యక్రమాలు మేం సేవలు అందించే ప్రాంతాలవారిపై సుస్థిర ప్రభావం చూపించాలన్న దృష్టితోనే మేం వీటిని చేపడుతున్నాం" అని చెప్పారు.

## సైబర్ మోసాల నివారణకు క్విక్ హీల్ టెక్నాలజీస్ రెడీ




పుణె/హైదరాబాద్ : సరిహద్దుల మధ్య సైబర్ బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యం లో మరియు పౌరుల లో డిజిటల్ పాద ముద్ర పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ భద్రతలో భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన పేరు క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్, దాని ప్రధాన మోసాల నివారణ పరిష్కారం యాంటీఫ్రాడ్.ఏఐ ప్రీమియం వెర్షన్ను అందించడానికి వ్యూహాత్మక చర్యను ప్రకటించింది. ఈ సాహసోపేతమైన మరియు సకాలంలో నిర్ణయం పెరిగిన సైబర్ యుద్ధ కార్యకలాపాల మధ్య, ముఖ్యంగా భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ ఫ్రంట్ భౌతికంగా కీలకమైనది.

అనేక లక్షణాలలో, ఫోన్లో కనిపించే హానికరమైన యాప్లను మాత్రమే కాకుండా దాచిన లేదా "అదృశ్య" యాప్లను కూడా గుర్తించే యాంటీఫ్రాడ్.ఏఐ యొక్క ప్రత్యేక సామర్థ్యం సైబర్ భద్రతా ల్యాండ్స్కేప్లో దానిని ప్రత్యేకంగా చూపుతుంది. ఈ దాచిన యాప్లు తరచుగా వినియోగదారు అవగాహన లేకుండా పనిచేస్తాయి మరియు ఫిషింగ్, స్పైవేర్ మరియు ఆర్థిక మోసం దాడులలో సాధారణంగా దోపిడీ చేయబడతాయి.

స్కామ్లు, స్పైవేర్ మరియు సైబర్ మోసాల నుండి పౌరులను రక్షించడం యొక్క ఆవశ్యకతను గుర్తించి, క్విక్ హీల్ ఈ పరిష్కారాన్ని ప్రీమియం ఆఫర్గా విస్తరించింది, వినియోగదారులు నిర్భయంగా డిజిటల్గా మారగలరని నిర్ధారించుకోవడానికి అవసరమైన రక్షణ సాధనాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రాప్యతను నిర్ధారిస్తుంది. ఈ చొరవ భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థను కాపాడవలసిన తక్షణ అవసరానికి అనుగుణంగా ఉంది, ముఖ్యంగా ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్  2024 ప్రారంభంలో సైబర్ మోసం నష్టాలు ?1750 కోట్లకు చేరుకున్నాయని నివేదించింది, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో 740,000 కేసులు నమోదయ్యాయి. వినియోగదారులను శక్తివంతం చేయడానికి క్విక్ హీల్ తీసుకున్న చర్య కీలకమైన సమయంలో డిజిటల్ భద్రతా అంతరాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## యమహా 5 ఏళ్ల రోడ్ సైడ్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్



భారతదేశంలో తన 40 సంవత్సరాల మైలురాయిలో భాగంగా, 5 సంవత్సరాల రోడ్ సైడ్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ను ప్రవేశపెట్టింది, ఇది కస్టమర్-కేంద్రీకృత సేవలు మరియు ప్రతి యమహా రైడర్ కు పూర్తి మనశ్శాంతి పట్ల దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. 5 సంవత్సరాలకు కేవలం రూ 975లికి అందుబాటులో ఉన్న పొడిగించిన రోడ్సైడ్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ దేశవ్యాప్తంగా 24 గంటలూ మద్దతును అందిస్తుంది, విస్తృత శ్రేణి ఆన్-రోడ్ అత్యవసర పరిస్థితులను కవర్ చేస్తుంది. ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ప్రయోజనాలు: ౹ బ్రేక్ డౌన్ లేదా ప్రమాదం జరిగినప్పుడు టోయింగ్ సపోర్ట్, ౹ బ్యాటరీ జంప్ స్టార్ట్ అసిస్టెన్స్ ౹ ఫ్లాట్ టైర్ సపోర్ట్, ౹ చిన్న సమస్యలకు రన్నింగ్ రిపేర్ సేవలు, ౹ అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం, ఈ కొత్త చొరవ యమహా ఇటీవల ప్రకటించిన 10 సంవత్సరాల 'టోటల్ వారంటీ' ప్రోగ్రామ్ లిలి (2౦8 సంవత్సరాల పొడిగించిన వారంటీ)ని పూర్తి చేస్తుంది, ఇది బ్రాండ్ యొక్క కస్టమర్-కేంద్రీకృత విధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ఆఫర్లు కలిసి, యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడానికి మరియు రైడర్లు వారి ప్రయాణంలోని ప్రతి దశలోనూ మద్దతు మరియు భద్రతను అనుభూతి చెందేలా చేయడానికి యమహా నిరంతర ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తాయి.

# పాక్ నోట చర్చలు.. అవన్నీ బూటకమే : కేంద్ర మాజీ మంత్రి ఎంజే అక్బర్



న్యూఢిల్లీ : విదేశాంగశాఖ మాజీ సహాయ మంత్రి ఎంజే అక్బర్ పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాక్ను సర్పంతో పోల్చిన ఆయన.. అబద్ధాలతో కాలం గడిపే, కపటనీతి కలిగిన దేశంతో చర్చలు జరపడం కష్టమేనన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపవచ్చుకదా? అంటూ కొందరు చేస్తున్న వాదనకు బదులిస్తూ.. దానికి వెనక లాజిక్ ఏంటని ప్రశ్నించారు. భాజపాఎంపీ రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో విదేశాల్లో పర్యటిస్తున్న విపక్ష బృందంలో ఉన్న అక్బర్.. కోపెన్హాగన్లో ప్రవా స భారతీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాక్పై నిప్పులు చెరిగారు."పాకిస్థాన్తో భారత్ ఎందుకు చర్చలు జరపదని కొందరు మిత్రులు అడుగుతున్నారు. అక్కడ చిత్తశుద్ధిలేని ప్రభుత్వం ఉంది. ఎవరితో చర్చలు జరపాలి? అక్కడ వాగ్దానాలను ఉల్లంఘించే ప్రభుత్వం ఉంది. ఎవరితో మాట్లాడాలి? విషపు నాలుక కలిగిన ప్రభుత్వం అది.. దానివల్ల ఎవరికి నష్టం?" అని అక్బర్ ప్రశ్నించారు. సర్పం ఎన్నడూ తన విషంతో చనిపోదన్న విషయాన్ని గుర్తుచేశారు. దేశంలో దీర్ఘకాలంగా అశాంతికి పాకిస్థాన్ ప్రధాన కారణమని మాజీ మంత్రి పేర్కొన్నారు. ఓ సాకుగా మారిన విషయాలపై చర్చల కోసం భారత్ తన సమయాన్ని వృథా చేసుకోదని స్పష్టం చేశారు. చర్చల కాలాన్ని దాయాది దేశం మరో ఉగ్రదాడికి ఉపయోగించుకుంటుందని మండిపడ్డారు. పాక్ నోట చర్చలు అనేవి బూటకపు మాటలు తప్ప మరేమీ లేదన్నారు. అవసరమైన విషయాలపై చర్చలు జరుపుతామని, అవి కూడా పీవోకేని తిరిగి తీసుకునే విషయంపైనేనని స్పష్టం చేశారు.

# దేశభద్రతకు కవచంగా నారీశక్తి

- ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నం
- ఇకపై తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇస్తామని పాకిస్థాన్కు హెచ్చరిక
- మహిళా శక్తి అమూల్యమైన సహకారానికి చిహ్నంగా మాతా అహల్యాబాయి
- మహిళల నేతృత్వంలోనే ఈ ప్రభుత్వం దార్శనికత తో అభివృద్ధి లక్ష్యం
- వారణాసి నగరంలోనే సేవ చేసే అవకాశం లభించడం నాకు దక్కిన గౌరవం మరోసారి మహిళా శక్తికి సెల్యూట్ చేస్తున్నా
- వర్చువల్గా పలుఅభివృద్ధి కార్యక్రమాలను ఆరంభించిన ప్రధాని
- మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్లో ప్రసంగించిన ప్రధాని మోడీ



భోపాల్ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్కు హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతి పెద్ద, విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, సైన్యం మొదటిసారి మహిళల కోసం రక్షణ ద్వారాలు తెరిచిందని తెలిపారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రశంసించారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందన్నారు. ఇందుకోసం గత పదేళ్లలో తమప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ తెలిపారు.

"దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూస్తోంది. ఇందుకోసం గత పదేళ్ల ప్రభుత్వం ఎన్నోచర్యలు తీసుకుంది. పాఠశాలల నుంచి యుద్ధభూమి వరకు దేశం తమ బిడ్డల ధైర్యసాహసాలపై పూర్తి నమ్మకంతో ఉంది. త్రివిధదళాల్లో మహిళలు కీలక బాధ్యతలు చేపడుతున్నారు. ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటు తున్నారు" అని – ప్రధాని మోదీ అన్నారు.

"నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళలు 250 రోజుల సముద్ర యాత్రను పూర్తిచేశారు. సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ సీమాంతర ఉగ్రవాదంకానీ నేడు భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారు. దేవీ అహల్య పవిత్రభూమి నుంచి దేశంలోని నారీశక్తికి మరోసారి సెల్యూట్ చేస్తున్నాను" అని మోదీ తెలిపారు. భోపాల్లో నిర్వహించిన మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇందోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

లోకమాత అహల్యాబాయి హోల్కర్ ఎప్పుడూ దైవ సేవకు, ప్రజలకు సేవ చేయడానికి మధ్య తేడాను గుర్తించలేదని, ఆమె ఎల్లప్పుడూ తనతో పాటు శివలింగాన్ని తీసుకెళ్లేవారని, ఇది ఆమె లోతైన భక్తిని సూచిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఆమె కాలంలోని సవాళ్లను గుర్తుచేసుకుంటూ, అటువంటి యుగంలో ఒక రాష్ట్రాన్ని నడిపించడం ముళ్ల కిరీటం ధరించడంతో సమానమని ఆయన నొక్కి చెప్పారు. అయినప్పటికీ, లోకమాత అహల్యాబాయి తన రాష్ట్ర శ్రేయస్సుకు కొత్త దిశానిర్దేశం చేసింది, పేదలకు కూడా సాధికారత కల్పించడానికి తనను తాను అంకితం చేసుకుంది. "లోకమాత అహల్యాబాయి భారతదేశ వారసత్వానికి గొప్ప సంరక్షకురాలు" అని శ్రీ మోదీ అన్నారు, దేశ సంస్కృతి, దేవాలయాలు మరియు తీర్థయాత్రలు దాడికి గురైన సమయంలో, వాటిని సంరక్షించే బాధ్యతను ఆమె స్వీకరించారని పేర్కొన్నారు. కాశీ విశ్వనాథ్తో సహా దేశవ్యాప్తంగా అనేక దేవాలయాల పునరుద్ధరణకు ఆమె చేసిన కృషిని ఆయన వ్యాఖ్యానించారు. వారణాసి నగరంలోనే సేవ చేసే అవకాశం లభించడం తనకు దక్కిన గౌరవమని ఆయన అన్నారు. ఇక్కడే లోక్మాత అహల్యాబాయి విస్తృత అభివృద్ధి పనులు చేపట్టారు.

"మాతా అహల్యాబాయి పేదలు మరియు అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే ఆదర్శప్రాయమైన పాలనా నమూనాను అమలు చేశారు" అని శ్రీ మోదీ నొక్కిచెప్పారు, ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంచడానికి ఆమె అనేక కార్యక్రమాలను ప్రారంభించారని ఆయన పేర్కొన్నారు. అటవీ ఉత్పత్తుల ఆధారంగా వ్యవసాయం, కుటీర పరిశ్రమలు మరియు చేతిపనులను ఆమె చురుకుగా ప్రోత్సహించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, ఆమె చిన్న కాలువలను అభివృద్ధి చేసింది మరియు విస్తృతమైన నీటి సంరక్షణ ప్రయత్నాలను చేపట్టింది, సుమారు 250–300 సంవత్సరాల క్రితం అనేక చెరువులను నిర్మించింది. రైతుల ఆదాయాన్ని పెంచడానికి మరియు పంట వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి ఆమె పత్తి మరియు సుగంధ ద్రవ్యాల సాగును ప్రోత్సహించింది. గిరిజన వర్గాలు మరియు సంచార సమూహాల పట్ల తన దార్శనికతను మోదీ నొక్కిచెప్పారు, వారి జీవనోపాధికి మద్దతుగా ఉపయోగించని భూమిపై వ్యవసాయ ప్రణాళికలను సులభతరం చేశారు. భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అనే గిరిజన మహిళ దర్శకత్వంలో పనిచేయడం తన గౌరవమని శ్రీ మోదీ అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత మహేశ్వరి చీరల కోసం కొత్త పరిశ్రమలను స్థాపించడం, దేశంలోని నేత కార్మికులకు గణనీయంగా ప్రయోజనం చేకూర్చడం ద్వారా వస్త్ర రంగానికి దేవి అహల్యాబాయి చేసిన సహకారాన్ని ఆయన గుర్తించి అభినందించారు. 250–300 సంవత్సరాల క్రితం గుజరాత్లోని జునాగఢ్ నుండి చీర నేత కుటుంబాలను దేవి అహల్యాబాయి ఆహ్వానించి, అదే సంస్థను ప్రారంభించారని ఆయన వివరించారు."ఆడపిల్లల వివాహానికి కనీస వయస్సు పెంపుదల, మహిళల ఆస్తి హక్కును కాపాడటం మరియు వితంతువుల పునర్వివాహానికి మద్దతు ఇవ్వడం వంటి ముఖ్యమైన సామాజిక సంస్కరణల కోసం దేవి అహల్యాబాయి హోల్కర్ ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు – ఆమె కాలంలో చర్చించడానికి కూడా కష్టమైన సమస్యలు" అని మోదీ అన్నారు. సామాజిక సవాళ్లు ఉన్నప్పటికీ, దేవి అహల్యాబాయి ఈ ప్రగతిశీల సంస్కరణలకు గట్టిగా మద్దతు ఇచ్చారని ఆయన నొక్కి చెప్పారు.

లోక్మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జు మధ్యప్రదేశ్లోని భోపాల్లో జరిగిన లోక్మాతా దేవి అహల్యాబాయి మహిళా సశక్తీకరణ్ మహాసమ్మేళన్లో ప్రసంగించారు. ఆయన భోపాల్లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు మరియు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆయన 'మా భారతి'కి నివాళులు అర్పించడం ద్వారా ప్రారంభించారు మరియు భారతదేశ మహిళల బలాన్ని గుర్తించారు. ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదించడానికి వచ్చిన సోదరీమణులు మరియు కుమార్తెల పెద్ద సమావేశానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, వారి ఉనికి తనకు గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు లోక్మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి అని, ఇది 140 కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తిదాయకమైన సందర్భం మరియు జాతి నిర్మాణంలో అత్యున్నత కృషికి తోడ్పడటానికి ఒక క్షణమని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. దేవి అహల్యాబాయిని ఉటంకిస్తూ, నిజమైన పాలన అంటే ప్రజలకు సేవ చేయడం మరియు వారి జీవితాలను మెరుగుపరచడం అని ఆయన పునరుద్ఘాటించారు. నేటి కార్యక్రమం ఆమె దార్శనికతను ప్రతిబింబిస్తుందని ఆమె ఆదర్శాలను ముందుకు తీసుకువెళుతుందని ఆయన వ్యాఖ్యానించారు. దాతియా మరియు సత్నాకు విమాన కనెక్టివిటీని జోడించడంతో పాటు ఇండోర్ మెట్రో ప్రారంభాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్టులు మధ్యప్రదేశ్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తాయి, అభివృద్ధిని వేగవంతం చేస్తాయి ు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని ఆయన నొక్కి చెప్పారు. హాజరైన వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

లోక్మాతా దేవి అహల్యాబాయి హోల్కర్ పేరు వినగానే ప్రగాఢ భక్తిని వ్యక్తం చేస్తూ, ఆమె అద్భుతమైన వ్యక్తిత్వాన్ని వర్ణించడంలో మాటలు సరిపోతాయని ( మోదీ అన్నారు. దేవి అహల్యాబాయి బలమైన సంకల్పం మరియు దృఢ సంకల్పం యొక్క శక్తిని సూచిస్తుందని, ఎంత ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, పరివర్తనాత్మక ఫలితాలను సాధించవచ్చని నిరూపిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. చరిత్రను గుర్తుచేసుకుంటూ, రెండున్నర నుండి మూడు శతాబ్దాల క్రితం, దేశం అణచివేతకు గురైనప్పుడు, అటువంటి అసాధారణ విజయాలను సాధించడం – తరతరాలుగా వాటి గురించి చర్చించుకుంటూనే ఉండటం – అంత తేలికైన పని కాదని శ్రీ మోదీ నొక్కిచెప్పారు.








వందకుపైగా డ్రోన్లతో

# ఉక్రెయిన్ పై రష్యా దాడి

..ఎదురు దాడులకు దిగిన కీవ్

శాంతి ఒప్పంద చర్చలకు సన్నద్ధం అవుతున్న ఇరుదేశాలు

అయినాఆగని పరస్పర దాడులు



తుర్కియా : ఇటీవల తుర్కియే వేదికగా రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష శాంతి చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. వాటి వల్ల ఫలితం లేకపోవడంతో తాజాగా మరోసారి ప్రత్యక్ష చర్చల కోసం రష్యా ప్రతిపాదనలు చేసింది. ఒకవైపు శాంతి ఒప్పందానికి సన్నద్ధం అవుతున్నప్పటికీ మరోవైపు ఇరుదేశాలు దాడులు కొనసాగిస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు మాస్కో.. కీవ్పై దాదాపు వందకు పైగా డ్రోన్లు, ఐదు క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొంది. వాటిలో 42డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసిందని తెలిపింది. జపోరిజ్జియా ప్రాంతంలోని ఫ్రంట్–లైన్ గ్రామం డోలింకాపై జరిగిన దాడిలో 9ఏళ్ల చిన్నారి మృతి చెందగా ..భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు జపోరిజ్జియా గవర్నర్ ఇవాన్ ఫెడోరోవ్ తెలిపారు. పలువురు గాయపడ్డారన్నారు. దీంతో కీవ్ సైతం మాస్కోపై ప్రతీకార దాడులు చేసింది. రష్యాలోని పలు ప్రాంతాలపై ఉక్రెయిన్ చేసిన డ్రోన్ దాడుల్లో 14మంది గాయపడ్డారని..పలు భవనాలు ధ్వంసమయ్యాయని రష్యా ఆరోగ్యశాఖ వెల్లడించింది. శుక్రవారం ఉక్రెయిన్ ప్రభుత్వ సలహాదారు ఆండ్రీ యెర్మాక్ మాట్లాడుతూ.. సోమవారం ఇస్తాంబుల్లో రష్యాతో ప్రత్యక్ష శాంతి చర్చలను తిరిగి ప్రారంభించడానికి కీవ్ సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే చర్చల ప్రారంభానికి ముందు యుద్ధం ముగింపుపై తన వైఖరిని తెలుపుతూ.. వాగ్దానం చేసిన మెమోరాండాన్ని రష్యా తమకు అందించాలని షరతు పెట్టారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ఆపడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మే 19న ట్రంప్, పుతిన్ ఫోన్ కాల్లో దాదాపు రెండు గంటలకుపైనే మాట్లాడుకున్నారు. అనంతరం పుతిన్ స్పందిస్తూ భవిష్యత్తు శాంతి ఒప్పందానికి సంబంధించి ఉక్రెయిన్తో కలిసి పనిచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. మరో వైపు ఉక్రెయిన్తో పోరాడడానికి ఇప్పటికే వేలమంది సైన్యాన్ని, ఆయుధాలను మాస్కోకు పంపిన ఉత్తర కొరియా తాజాగా మరో 14 వేల మంది సైన్యం, 9లక్షల రౌండ్ల మందుగుండు సామగ్రి, 100 బాలిస్టిక్ క్షిపణులు, రాకెట్ లాంచర్లు రష్యాకు పంపినట్లు సమాచారం. దీంతో యుద్ధం ముగింపుపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.: ఇటీవల తుర్కియే వేదికగా రష్యా, ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష శాంతి చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. వాటి వల్ల ఫలితం లేకపోవడంతో తాజాగా మరోసారి ప్రత్యక్ష చర్చల కోసం రష్యా ప్రతిపాదనలు చేసింది. ఒకవైపు శాంతి ఒప్పందానికి సన్నద్ధం అవుతున్నప్పటికీ మరోవైపు ఇరుదేశాలు దాడులు కొనసాగిస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు మాస్కో.. కీవ్పై దాదాపు వందకు పైగా డ్రోన్లు, ఐదు క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొంది. వాటిలో 42డ్రోన్లను తమ సైన్యం ధ్వంసం చేసిందని తెలిపింది.

# ఫలించిన భారత్ దౌత్యం

పాక్ గురించి నిజాలు తెలుసుకున్న కొలంబియా



కొలంబియా : ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే తమ సంతాప ప్రకటనను కొలంబియా వెనక్కి తీసుకుంది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా థరూర్ నేతృత్వంలోని బృందం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆ దేశ విదేశాంగ శాఖ ఉప మంత్రి రోసా యెలాండ్ విలా విసెన్సియోతో థరూర్ భేటీ అయ్యారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్కు సంబంధించిన పూర్తి విషయాలను ఆయన తెలియజేశారు. అనంతరం యెలాండ్ మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. 'ఈ రోజు భారత బృందం మాకు అన్ని విషయాలను తెలియజేసింది. కశ్మీర్లో ఏం జరిగిందనేది పూర్తిగా తెలుసుకున్నాం. దాడులకు దారితీసిన పరిస్థితిపై అవగాహన వచ్చింది' అని పేర్కొన్నారు. ఈ ప్రకటన అనంతరం థరూర్ కొలంబియా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై తమ వైఖరిని వారు పూర్తిగా తెలుసుకున్నారని థరూర్ తెలియజేశారు. కొలంబియాకు పర్యటనకు వెళ్లిన థరూర్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్లోని ఉగ్రస్థావరాలపై భారత్ దాడి చేసిన తర్వాత అక్కడ మరణించిన వారికి కొలంబియా సంతాపం తెలపడంపై ఆయన అసహనం వ్యక్తంచేశారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక ఉగ్రదాడులను భరించిందని తెలిపారు. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోందని వివరించారు

# దేశంలో కొవిడ్ కేసులు మూడు వేలు పై మాటే



- ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడి
- తొలి స్థానంలో కేరళ, రెండో స్థానంలో మహా రాష్ట్ర
- ఆంధ్ర ప్రదేశ్ లోనూ విస్తరిస్తున్న కోవిడ్
- ఆందోళనలో ప్రజలు - గణాంకాలపై అనుమానాలు

ఢిల్లీ: దేశంలో మళ్లీ కొవిడ్ కేసులు కలకలం రేపుతున్నాయి. కోవిడ్-19 కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. యాక్టివ్ కేసుల సంఖ్య 3 వేలకు చేరువయ్యింది. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, ఢిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. గత 24 గంటల్లోనే ఏడుగురు వైరస్తో మరణించడం ఆందోళన రేకెత్తిస్తోంది. పలు రాష్ట్రాల్లో కేసులు వెలుగు చూస్తున్నప్పటికీ.. దాపరికాలు పాటిస్తున్నాయి. ఈ లిస్ట్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. దేశంలో ఇప్పుడు మూడు వేల మందికి పైగా కరోనా సోకింది. వీరంతా వివిధ దశల్లో చికిత్స పొందుతున్నారు. రోజురోజుకూ కరోనా బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య ఏడుకు చేరుకుంది. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతన్నా.. కేరళ రాష్ట్రంలో మాత్రం కరోనా వ్యాప్తి తీవ్ర స్థాయిలో ఉందని వైద్య ఆరోగ్య శాఖ చెబుతోంది. కేరళలో ప్రస్తుతం 1,147 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తరువాతి స్థానంలో 424 కేసులతో మహారాష్ట్ర ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో కూడా కరోనా వ్యాప్తి తీవ్రత అధికంగా ఉ:దంటున్నారు. అలాగే కరోనా బారిన పడి కోలుకున్న వారి సంఖ్య కూడా భారీగానే ఉందని చెబుతున్నారు. ఈ నెల 25 నుంచి కరోనా వ్యాప్తి తీవ్రత అధికమైందంటున్నారు. గత నాలుగు రోజులుగా కరోనా బారిన పడిన వారి సంఖ్య మూడు రెట్లు పెరిగిందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా.. మే 30 నాటికి మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ వెల్లడించింది. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక ఏపీలో తాజాగా.. ఏలూరు జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కలెక్టరేట్లోని ముగ్గురు ఉద్యోగులకు వైరస్ సోకింది. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే.. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు.. వైద్యుల సూచన మేరకు ఆ ముగ్గురు ఉద్యోగుల్ని ఐసోలేషన్కి పంపించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఆందోళనకు గురయ్యారు. తమను అప్రమత్తం చేయకుండా అధికారులు ఇలా వ్యవహరించడం ఏంటని మండిపడుతున్నారు.ఏపీలో విశాఖపట్నం, కోనసీమ, పశ్చిమగోదావరి, గుంటూరు.. ఇలా కేసులు వెలుగు చూశాయి. కడపలో కరోనా కేసు వెలుగు చూస్తే.. దానిని అధికారులు దాచిపెట్టే ప్రయత్నం చేయడం తెలిసిందే. టీడీపీ మహానాడు నేపథ్యంలోనే ప్రభుత్వ సూచన మేరకు అధికారులు అలా చేశారనే ప్రచారం విస్తృతంగా జరిగింది కూడా. రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదు అవుతున్నా.. ఆ సంఖ్యను ఇంకా సింగిల్ డిజిట్గానే ప్రభుత్వం ప్రకటిస్తుండడం గమనార్హం. ఇంకోవైపు విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో కోవిడ్తో ఒకరు మరణించినట్టు ప్రచారం జరగ్గా.. ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం దానిని కొట్టిపారేశారు.

**రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..** డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 2,710గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,147 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294, గుజరాత్లో 223, తమిళనాడులో 148, కర్ణాటకలో 148, పశ్చిమబెంగాల్లో 116, రాజస్థాన్లో 51 కేసులు, ఉత్తరప్రదేశ్లో 42, పుదుచ్చేరిలో 25, హరియాణాలో 20, ఆంధ్రప్రదేశ్లో 16, మధ్యప్రదేశ్లో 10, గోవాలో 7, ఒడిశా, పంజాబ్, జమ్మూకశ్మీర్లలో ఒక్కో రాష్ట్రంలో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో ఒక్కో రాష్ట్రంలో మూడు కేసులు నమోదవగా.. మిజోరం, అస్సాంలలో చెరో ఇద్దరు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది.

# భారత యుద్ధ విమానాలకు నష్టం వాస్తవమే

సీడీఎస్ జనరల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణల్లో యుద్ధ విమానాలకు నష్టం జరిగినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే ఎన్ని యుద్ధ విమానాలకు నష్టం వాటిల్లింది, ఎంత మేరకు లాస్ జరిగింది అనేది ఆయన చెప్పలేదు. కానీ భారత్కు చెందిన 6 ఫైటర్ జెట్లను కూల్చివేసినట్లు పాక్ చేస్తున్న వాదనను మాత్రం ఆయన తోసిపుచ్చారు. అది 'పూర్తిగా అవాస్తవం' అని స్పష్టం చేశారు. భారత్ కోల్పోయిన యుద్ధ విమానాలపై సీడీఎస్ స్పందించడం ఇదే తొలిసారి కావావడం గమనార్హం.బ్లూమ్బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సీడీఎస్ మాట్లాడుతూ, 'విమానాలను కోల్పోవడం కంటే దానికి గల కారణాలు కనుగొనడం ముఖ్యం. అప్పుడే భారత సైన్యం తన వ్యూహాలను మరింత మెరుగుపరుచుకొని, తిరిగి దాడి చేయగలగుతుంది' అని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.

ఈ నెల ఆరంభంలో పాకిస్థాన్ తో జరిగిన నాలుగు రోజుల సైనిక ఘర్షణల్లో భారత్ తన యుద్ధ విమానాలను కోల్పోయిందా? అని జనరల్ చౌహాన్ను అడగగా, ఆయన ఈ విధంగా తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు. "మంచి విషయం ఏమిటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే అర్థం చేసుకున్నాం. వాటిని సరిదిద్దుకున్నాం. రెండు రోజుల తర్వాత మేము మళ్లీ దాడులు చేశాం. పాక్లోని సుదీర్ఘ లక్ష్యాలపై మా ఫైటర్ జెట్లతో దాడి చేయగలిగాము" అని సీడీఎస్ జనరల్ చౌహాన్ వివరించారు.

**అణ్వాయుధాలు వాడాల్సిన అవసరం లేదు!**

అణు యుద్ధాన్ని ఆపానన్న డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించడానికి జనరల్ చౌహాన్ నిరాకరించారు. అయితే 4 రోజుల భారత్–పాక్ ఘర్షణ అణుయుద్ధానికి ఏమాత్రం చేరువకాలేదని స్పష్టం చేశారు. అణ్వాయుధాలను వాడాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్ దాడులను అడ్డుకోవడంలో చైనా రక్షణ వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేశాయన్న పాక్ వాదనను ఆయన తోసిపుచ్చారు. చైనాకు సంబంధించిన రక్షణ వ్యవస్థలు సరిగ్గా పని చేయలేదని త్రిదళాధిపతి స్పష్టం చేశారు. భారీగా రక్షణ వ్యవస్థలు మోహరించిన పాక్ వాయుసేన స్థావరాలపైనే, మీటర్ కూడా తేడా లేకుండా అత్యంత కచ్చితమైన దాడులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సీడీఎస్ జనరల్ చౌహాన్ షాంగ్రి–లా డైలాగ్ లో పాల్గొనడం కోసం సింగపూర్ లో ఉన్నారు.

**అది సహజమే!** గతంలో (మే 11న) ఇండియన్ ఎయిర్ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షన్ ఏకే భారతి కూడా పరోక్షంగా సైనిక విమానాలు కోల్పోయిన విషయం తెలిపారు. సైనిక పోరాట్లో ఫైటర్ జెట్లను కోల్పోవడం సహజమేనని ఆయన పేర్కొన్నారు.

# 10 న భారత్ బంద్ : మావోయిస్టు కేంద్ర కమిటీ పిలుపు

చత్తీస్ఘడ్: జూన్ 10వ తేదీన భారత్ బంద్కు పిలుపునిస్తున్నట్లు మావోయిస్టు కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. 27 మంది మావోయిస్టుల ఎన్కౌంటర్కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది.వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావో?యిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం తమతో చర్చలు జ.రపాలని కూడా మావోయిస్టు కేంద్ర కమిటీ ఇదివరకే విన్నవించింది. అయితే మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసన భారత్ బంద్ కు పిలుపునిచ్చింది

# లాలూకు చుక్కెదురు

న్యూఢిల్లీ: ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో ట్రయల్ కోర్టు విచారణ నిలుపుదల కోరుతూ ఆయన వేసిన పిటిషన్ను కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే ఈ అంశం ప్రత్యేక న్యాయమూర్తి ముందు వాదనలకు సిద్ధంగా ఉందని, ఈ తరుణంలో స్టే కుదరదని స్పష్టం చేసింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. 2008–09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. అందులో కొన్ని అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ అభియోగాలతో ఆయనతోపాటు మరో 15 మందిపై 2022 మే 18న సీబీఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే ఏడాది అక్టోబరులో తొలి ఛార్జ్షీట్ను దాఖలు చేయగా, 2023 జులై 3న మరో ఛార్జ్షీట్ను సమర్పించింది.




# ప్రధాని మోడీపై సీఎం రేవంత్ విమర్శలు చేయడం దారుణం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ పై చేసిన వ్యాఖ్యలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాచం వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో తిరంగా ర్యాలీ. ఈ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను శంకిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ డాక్టర్ కె. లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు.రేవంత్ రెడ్డి పాక్ చేతిలో రాఫెల్ యుద్ధ విమానాలు కోల్పోయాయని, భారత సైన్యాన్ని అవమానించేలా మాట్లాడడం భావ్యమైంది కాదని లక్ష్మణ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు దేశ రక్షణ దళాల మనోబలం, దేశ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక అదే సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై ఉన్న అక్కసును భారత ఆర్మీ, దేశంపై ప్రదర్శించడం దారుణం అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత సైన్యం ఉగ్రవాదాన్ని కఠినంగా ఎదుర్కొంటున్నదని, ఉరి, పుల్వామా దాడులకు ప్రతిగా పాక్లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినదని ఆయన గుర్తు చేశారు.ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం దేశ శక్తిని ప్రపంచానికి చూపించినప్పటికీ, తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు సరికాదన్నారు. దేశ ప్రజలు, రాజకీయ నేతలు ఈ వ్యాఖ్యలను గమనించి స్పందించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్ కొరడాల పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనుకూలంగా మాట్లాడే కాంగ్రెస్ నాయకుల భాషతీరు దేనికి సంకేతమో స్పష్టం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం ప్రపంచానికి మన శక్తిని స్పష్టంగా తెలియజేసినప్పటికీ, తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు భారత ఆర్మీని మనోస్థైర్యాన్ని గాయపరిచేలా ఉందని మండిపడ్డారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, బిజెపి నాయకులు నరేందర్ రెడ్డి, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు

● గోశాలల ఏర్పాటుకు కమిటీ ప్రణాళికలు సిద్ధం చేయాలి చేయాలని ఆదేశం ●రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పాకిస్థాన్తో కాల్పుల విరమణపై ట్రంప్ ఎలా ట్వీట్ చేశారు

### ప్రధాని మోదీపై మంత్రి ఉత్తమ్ ప్రశ్నల వర్షం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః చైనా , పాకిస్థాన్తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్లో భారత ఎయిర్ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు.

భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్బర్గ్ ఛానెల్లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను సప్లై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో రేవంత్రెడ్డి స్కామ్

● రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్ష ● బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధోःపాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టుకుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీలకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.



## బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదు

### ఎమ్మెల్సీ మధుసూదనాచారి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుంది అనే కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్ను కేసీఆర్ ఎదుర్కొన్నారు.

తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుంది. పార్టీలో ఏ నిర్ణయం అయినా కేసీఆర్ తీసుకుంటారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు అని మధుసూదనాచారి తెలిపారు.

# అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు




● రూ.91 లక్షల నగదు, 7 సెల్ఫోన్లు స్వాధీనం ● ఏడుగురు నిందితుల అరెస్టు ● ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి

కర్నూలు జిల్లాలోని ఆదోనీలో క్రికెట్ బెట్టింగ్ ముఠా యథేచ్ఛగా బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్లు అందుబాటులోకి రావడంతో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా యువతకు క్రికెట్పై ఉన్న ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు ముగ్గులోకి దింపుతున్నారు. పలు బెట్టింగ్ యాప్ల ద్వారా యువతను ఇందులోకి లాగుతున్నారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి యువతను బెట్టింగ్ పెట్టేలా చేస్తున్నారు. డబ్బులు వస్తాయనే ఆశతో వందలు, లక్షల్లో యువత అప్పుచేసి మరీ బెట్టింగ్ పెడుతున్నారు. బెట్టింగ్లో యువత ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారు. బెట్టింగ్లో డబ్బులు కోల్పోవడంతో యువత ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ ముఠాపై పోలీసులకు ఫిర్యాదులు అందండతో దీనిపై దృష్టి సారించారు. ఇవాళ(శనివారం) పలువురిని ఆదోనీ పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోనీలో బెట్టింగ్కు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో బెట్టింగ్కు పాల్పడుతున్న అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేశారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమక్షంలో మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. బెట్టింగ్ వల్ల నిర్వాహకులకు మాత్రమే లాభం ఉంటుందని సామాన్యులు మోసపోతున్నారని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ యాప్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రికెట్ బుకీలు డబ్బు ఆశ చూపి యువతను క్రికెట్ బెట్టింగ్కు ప్రోత్సహించినా..బెట్టింగ్కి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

## మహేష్ కుమార్ గౌడ్వి చిల్లర రాజకీయాలు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పీసీసీ అధ్యక్ష హోదాలో ఉంటూ మహేశ్కుమార్గౌడ్ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శించారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్తో బీఆర్ఎస్ నేతలు రహస్యంగా సమావేశమయ్యారంటూ మహేశ్కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. "బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. మా పార్టీ నుంచి వెళ్లిన నేతలను వ్యక్తిగతంగా ఎప్పుడూ కలవలేదు. పెళ్లిలోనో, చావులోనో కలిసిన సందర్భాలే తప్ప వ్యక్తిగతంగా కలవలేదు. మీరు విలువలు విస్మరించి రేవంత్రెడ్డి బాటలోనే నడుస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీల అమలుపై దృష్టిపెట్టాలి" అని హరీశ్రావు తెలిపారు.






## దూకుడు పెంచిన కవిత

### తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఓపెనింగ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఇటీవల ఎమ్ఎల్సీ కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖ బహిర్గతం అయినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వ్యవహారం హీటెక్కుతోంది. ఈ నేపథ్యంలో కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఓపెనింగ్ కు రెడీ అయ్యింది. ఇందిరా పార్క్ వద్ద పనిచేస్తున్న తెలంగాణ జాగృతి కార్యాలయం మూసివేయనున్నారు. ఇవాళ సాయంత్రం 4.00 గంటలకు బంజారాహిల్స్ లో ఎమ్ఎల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసం పక్కన ఉన్న భవనంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన పూజ ఏర్పాట్లు చేస్తున్నారు. పూజ అనంతరం ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి తరఫున కేసీఆర్ కి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై.. జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా పై.. కొత్త కార్యాలయంలో మాట్లాడనున్నారు. కేసీఆర్ కు మద్దతుగా తెలంగాణ జాగృతి తరఫున కవిత పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు.












## అట్టహాసంగా మిస్‌వరల్డ్ 2025 గ్రాండ్ ఫినాలే

హైదరాబాద్: ప్రపంచ సుందరి–2025 ఫైనల్ పోటీలు ప్రారంభమయ్యాయి. బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైదరాబాద్లోని హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా ఈ పోటీలు జరుగుతున్నాయి. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాల భామలు పోటీ పడిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు పోటీల్లో సత్తా చాటి 16 మంది క్వార్టర్స్కు ఎంపికయ్యారు. చివరి రౌండ్లో అమెరికా–కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా–ఓషియానా ఖండాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తారు.ఈ నలుగురిలో తుది ప్రశ్న ద్వారా న్యాయనిర్ణేతలు మిస్‌వరల్డ్‌ను ప్రకటించనున్నారు. ఫైనల్ పోటీలకు జడ్జిలుగా జడ్జిలుగా.. జూలియా మోర్లీ, సోనూ సూద్, సుధా రెడ్డి, రానా దగ్గుబాటి, జయేష్ రంజన్, మనూషి చిల్లర్, నమ్రత శిరోద్కర్, డోనా వాల్ష్ వ్యవహరిస్తున్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలతో రూపొందించిన భారతీయ సంప్రదాయ వస్త్రాలతో కంటెస్టెంట్‌లు ఆకట్టుకున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్న ప్రభాకర్, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## "స్కై" నుంచి 'జర్నీఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్'



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "స్కై". ఈ చిత్రాన్ని వాలోర్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ లో నాగి రెడ్డి గుంటక, పృథ్వీ పెరిచెర్ల, శ్రీ లక్ష్మీ గుంటక, మురళీ కృష్ణంరాజు నిర్మిస్తున్నారు. పృథ్వీ పెరిచెర్ల దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న "స్కై" సినిమా నుంచి 'జర్నీ ఆఫ్ ఎమోషనల్ స్కై టీజర్' లాంఛ్ చేశారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ - నన్ను నేను హీరోగా కంటే ఒక నటుడిగా భావిస్తా. ఈ సినిమాలో ప్రతిభ గల టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. రీసెంట్ గా మా మూవీ స్క్రీనింగ్ చేసినప్పుడు నా క్యారెక్టర్ ను మర్చిపోయి సినిమాను ఎంజాయ్ చేశా. నేను ఎలా నటించాను అని మా టీమ్ మెంబర్స్ ను అడిగితే ఎంకరేజింగ్ గా చెప్పారు. మా టీమ్ లో రసూల్ గారి లాంటి చాలా ఎక్స్పీరియన్స్ టెక్నీషియన్ ఉండటం ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది. త్వరలోనే "స్కై" మూవీతో మీ ముందుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం. అన్నారు.హీరోయిన్ శృతి శెట్టి మాట్లాడుతూ - "స్కై" సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు థ్యాంక్స్. మా టీమ్ అంతా మనసు పెట్టి ఈ మూవీకి వర్క్ చేశాం. వీలైనంత త్వరగా "స్కై" సినిమాను మీ ముందుకు తీసుకురావాలని ఎగ్జైటింగ్ గా ఉన్నాం. మా సినిమా ప్రతి ఒక్క ఆడియెన్ కు నచ్చుతుంది అన్నారు.

## 'సైయారా' టీజర్



యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం 'సైయారా'. వైఆర్ఎఫ్ బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచ నాలకు తగ్గట్టుగానే ఈ 'సైయారా' చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు. ఈ క్రమంలో అహాన్ పాండే, అనీత్ జంట ఎలా ఉండ బోతోంది? అసలు వారిద్దరి ప్రపంచం ఎలా ఉంటుందో తెలియజేసేందుకు టీజ ర్‌ను విడుదల చేశారు. ఇంటెన్స్ లవ్ స్టోరీగా రాబోతోన్న ఈ 'సైయారా' టీజర్‌ను రిలీజ్ చేశారు. సైయారా చిత్రాన్ని కంపెనీ సీఈఓ అక్షయ్ విధాని నిర్మించారు. ఇక ఈ మూవీ టీజర్‌ను గమనిస్తే.. ఇదొక ఇంటెన్స్ లవ్ డ్రామా అని అర్థం అవుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా ఈ ప్రేమ కథను అంతే అందంగా తెరకెక్కించారు. హీరో హీరోయిన్ల పరిచ యం, ప్రేమ, బ్రేకప్ వంటి సీన్లతో టీజర్‌ను అం దంగా మలిచారు. ఇద్దరి నటన ఈ టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవచ్చు. ఇక విజువల్స్, మ్యూజిక్ ఈ చిత్రానికి మేజర్ అస్సెట్ కానున్నాయి. సైయారా అంటే ఆకాశంలోని ఒంటరి తార అని టీజర్ చూస్తే అర్థం తెలుస్తోంది.

## 'పరమపద సోపానం' నుండి 2వ లిరికల్

'అర్ధనారి' 'తెప్ప సముద్రం' 'వెడ్డింగ్ డైరీస్' వంటి వైద్యమైన సినిమాల్లో హీరోగా నటించి అలరించిన అర్జున్ అంబటి.. అటు తర్వాత 'బిగ్ బాస్' రియాలిటీ షో ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా దగ్గరయ్యారు. అతను హీరోగా రూపొందిన లేటెస్ట్ మూవీ 'పరమపద సోపానం'. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. 'ఎస్.ఎస్.మీడియా' సంస్థ పై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు.గుడిమిట్ల ఈశ్వర్ సహ నిర్మాతగా వ్యవహరించారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన నాగ శివ 'పరమపద సోపానం' చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శ కత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచ వ్యాప్తంగా జూలై 11న గ్రాండ్‌గా విడుదల కాబో తోంది 'పరమపద సోపానం'. ఇటీవల ప్రమోషన్లను కూడా మొదలుపెట్టారు. ఇందులో భాగంగా.. విడు దల తేదీ పోస్టర్‌ను అలాగే 'చిన్ని చిన్ని తప్పు లేవో' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.ఈ రెండిటికీ కూడా ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది.



ముఖ్యంగా 'చిన్ని చిన్ని తప్పులేవో' పాట బాగా వైరల్ అయ్యి సినిమాపై అంచనాలు పెంచింది. ఇక ప్రమో షన్లలో భాగంగా 2వ లిరికల్ సాంగ్ ను కూడా విడుదల చేశారు చిత్ర యూనిట్ సభ్యులు. 'ఘూమ్ ఘూమ్' అంటూ సాగే ఈ పెప్పీ మాస్ నెంబర్ ను కొద్దిసేపటి క్రితం యూట్యూబ్లో విడుదల చేశారు. స్టార్ సింగర్ గీతా మాధురి ఈ గీతాన్ని ఆలపించారు. ఆమె మాట్లాడుతూ.. " 'పరమపద సోపానం' లో 'ఘూమ్ ఘూమ్' అనే పాటని పాడాను.నాగ శివ పూరి వద్ద చాలా సినిమాలకు అసోసియేట్ గా వర్క్ చేశారు. ఇప్పుడు దర్శకుడిగా మారి మనముందుకు 'పరమపద సోపానం' ని తీసుకొస్తున్నారు. 'ఘూమ్ ఘూమ్' పాటని చాలా ఎంజాయ్ చేస్తూ పాడాను. ఇది మంచి స్వింగ్ ఉన్న పాట. కచ్చితంగా ఈ పాట అందరినీ అలరిస్తుంది. టీం అందరికీ థాంక్స్ అండ్ ఆల్ ది బెస్ట్" అంటూ చెప్పుకొచ్చారు.

## ధర్మచక్రం ఆడియో



తెలుగు రాజకీయ, సినీ రంగాల్లో సంచలనం సృష్టించేందుకు సిద్ధ మవుతోన్న చిత్రం 'ధర్మచక్రం'. ఈ సినిమాను నిస్వార్థ సేవా దృక్పథంతో స్థాపితమైన ఎస్ఐఎఫ్ఎఎ సంస్థ నిర్మి స్తోంది. ఈ సంస్థను స్థాపిం చిన వ్యక్తి, గత ముప్పై ఏళ్లుగా సొంత ఖర్చులతో, ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా, ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ధర్మచక్రం' సినిమా షూటింగ్ పూర్తయినట్లు ఎస్ఐఎఫ్ఎఎ సంస్థ ప్రకటించింది. ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మూవీ డైరెక్టర్ వెంకటరమణ పసుపులేటి మాట్లా డుతూ.. 'ధర్మచక్రం' సినిమా చంద్రబాబు నాయుడు గారుఎంతో కష్టపడి, పార్టీ విలువలను కాపాడిన జీవన గాథకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఈ సినిమా ద్వారా" నోటు రుచి మరిగిన వారికి పదవులిస్తే ఓటు విలువ తగ్గుతుందనే" సందేశాన్ని ప్రేక్షకులకు అంది స్తున్నాం. ధర్మం గెలుస్తుంది అనే సందేశాన్ని తెరకెక్కించాము. రాముడుని అడవికి పంపించే దాక మందర నిద్రపోని విధంగా..., ఈ సినిమాను ఆపాలని కొందరు ప్రయత్నిస్తున్నప్పటికీ...'ధర్మచక్రం' సినిమా సూపర్ హిట్ అవుతుంది.

## '25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల'
### సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టొరీ టెల్లింగ్




సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల సినీ ఇండస్ట్రీలో 25 ఏళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో మెగాస్టార్ చిరంజీవిని కలిశారు శేఖర్ కమ్ముల. ఈ సందర్భంగా '25 ఇయర్స్ అఫ్ శేఖర్ కమ్ముల' సెలబ్రేటింగ్ ది సోల్ అఫ్ స్టొరీ టెల్లింగ్ పోస్టర్ ని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేసి ఆయన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ శేఖర్ కమ్ముల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ చేశారు. "టీనేజీలో ఒక్కసారి చిరంజీవి గారిని దగ్గరగా చూశాను. 'ఈయనతో సినిమా తీయాలి' అనే ఫీలింగ్. అంతే. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఇయర్స్. lets celebrate అని మా team అంటే నాకు గుర్తొచ్చింది చిరంజీవిగారే. కొన్ని generationsని inspire చేసిన personality ఆయన. 'chase your dreams, success మనల్ని follow అయి తీరుతుంది' అన్న నమ్మకం ఇచ్చింది చిరంజీవి. so, నా 25 years journey celebration అంటే ఆయన presenceలోనే చేసుకోవాలి అనిపించింది. Thank You Sir. ఈ momentsలోనే కాదు, నా టీనేజ్ నుండి మీరు నా ముందు ఇలాగే ఉన్నారు' అని శేఖర్ కమ్ముల రాసుకొచ్చారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకు న్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## మేఘాలు చెప్పిన ప్రేమ కథ టీజర్

యంగ్ హీరో నరేష్ అగస్త్య అప్ కమింగ్ మూవీ మేఘాలు చెప్పిన ప్రేమ కథతో అందరినీ ఆకర్షించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రం సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మిస్తున్నారు. విపిన్ దర్శకత్వం వహించిన కంటెంట్-రిచ్ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా ఇది. ఫస్ట్-లుక్ పోస్టర్ తో పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత, మేక ర్స్ ఇప్పుడు టీజర్ ను లాంచ్ చేశారు. ఈ కథ ఒక ప్రతిభావంత మైన సంగీతకారుడి చుట్టూ తిరుగుతుంది. అతడు ఒక గొప్ప ఆల్బమ్‌కి స్ఫూర్తి పొం దేందుకు ప్రశాం తమైన పర్వత ప్రాం తానికి వెళ్తాడు. అక్కడ ఓ అమ్మాయిని కలుస్తాడు. ఈ ఇద్దరి జర్నీ హృదయానికి హత్తుకునే బంధాన్ని తెరపై ఆవిష్కరి స్తాయి. టీజర్ చివర్లో హీరో లేచిపోయిన జంటని చూశావా అని హీరోయిన్ ని సరదాగా అడిగే సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. నరేష్ అగస్త్య తన పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. రబియా ఖతూన్ లైవ్లీగా కనిపించింది రాధికా శరత్‌కుమార్ కథకు బలాన్నీ, వాల్యూని జోడించుతుంది. దర్శకుడు విపిన్ ఒక అందమైన ప్రేమకథను ఎంచుకున్నారు, అద్భుతమైన పర్వతప్రాంతంలోని నేపథ్యంలో సాగుతుంది, అక్కడ సంగీతం ఒక కీలకమైన పాత్రను పోషిస్తుంది. సినిమాటోగ్రాఫర్ మోహన కృష్ణ సహజ సౌందర్యాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరణ్ మ్యూజిక్ మ్యాజికల్‌గా వుంది. డైలాగ్స్ కట్టిపడేస్తున్నాయి. ఆర్ట్ డైరెక్టర్‌గా తొటా తరణి, ఎడిటర్‌గా మార్తాండ్ కె. వెంకటేష్ అద్భుతమైన వర్క్ అందించారు. టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ చిత్రం గ్రాండ్ థియేట్రికల్ విడుదల కోసం ప్రేక్షకుల్లో క్యురియాసిటీని పెం చింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ విపిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది చాలా క్లీన్ ఎంటర్టైనర్. చూసి నప్పుడు మంచి ఫీలింగ్ వస్తుంది. మా సినిమాలో ప్రిన్స్ రామ వర్మ గారినే పెద్ద సంగీత విద్వాంసులు, ట్రావెల్ కోర్ వాం సులు ఒక ఇంపార్టెంట్ గెస్ట్ రోల్ చేశా.రు ఆయన రాచరికాన్ని అన్నిటిని త్యాగం చేసి మంగళంపల్లి వారి దగ్గర 18 సంవత్సరాలు సంగీత సాధన చేశారు. అలాంటి స్పెషల్ పర్సన్ మన సినిమాలో పాడారు. అలాగే నటించారు. ఇందులో ఒక పాట ఉంది. అందులో మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ యూజ్ చేయలేదు. మీ అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉంది' అన్నారు.



## "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" ట్రైలర్ లాంఛ్



నార్నే నితిన్ ,చిత్ర పరిశ్రమంలోకి ఎన్టీఆర్ బావమరిదిగా ఎంట్రీ ఇచ్చి వరుస విజ యాలు అందు కుంటున్న యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో. తనకంటూ ఓ పంథాన్ని ఏర్పరచుకుని ప్రేక్షకుల మదిలో నటన పరంగా మంచి మార్కులు సంపాదించుకుంటు న్నారు నార్నే నితిన్. అలాగే జాతీయ అవార్డు విన్నర్, "శత మానం భవతి" దర్శకులు సతీష్ వేగేశ్న దర్శక త్వంలో నార్నే నితిన్'శ్రీ శ్రీ శ్రీ రాజా వారు' జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన సరసన సంపద హీరోయిన్‌గా నటిస్తు న్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై చిం తపల్లి రామారావు నిర్మించారు. అన్నికమర్షి యల్ ఎలిమెంట్స్‌తో యూత్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ చిత్రంఅత్యధిక థియేటర్లలో జూన్ 6న ప్రేక్షకులకు ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను హైదరాబా ద్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సతీష్ వేగ్నేష్న, నిర్మాత చింతపల్లి రామారావు, కో ప్రొడ్యూ సర్ సుబ్బారెడ్డి,, దర్శక నిర్మాత రాజేష్ పుత్ర, రఘు కుంచే, రచ్చ రవి, సంగీత దర్శకుడు కైలాషా మీనన్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సతీష్ వేగేశ్న మాట్లాడుతూ – మా "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సినిమా సాంగ్స్, ట్రైలర్ ను సక్సెస్ చేసిన మీ అందరికీ థ్యాంక్స్. ఈ సినిమాలో నరేష్ ఒక డైలాగ్ చెబుతారు. మనల్ని మనం జయించుకోవడమే సక్సెస్ అంటే. ఈ కాన్సెప్ట్‌తో సినిమాను రూపొందించాం. మా హీరో నార్నే నితిన్ పక్కింటి కుర్రా డిలా మొదలుపెట్టి, యాక్షన్ పరంగా ఆకట్టుకుంటూ అద్భుతంగా పర్ ఫార్మ్ చేశాడు. హీరోయిన్ సంపద మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నా సినిమాల్లో ఎక్కువ మంది ఆర్టిస్టులు ఉంటారు. కారణం మన కుటుంబాల్లో ఎలా ఎక్కువమంది మనవాళ్లు ఉండేవారే. నా కథల్లోనూ అలాంటి పాత్రలే పలకరిస్తాయి. మరుగున పడిన కొన్నింటిని చూపించాలనే నా మూవీస్ ద్వారా తాపత్రయపడుతుంటాను.

## అత్యంత వైభవంగా కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవం




స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సమర్పణలో ప్రముఖ సంస్థ కళావేదిక నిర్వహణలో జరిగిన సి బి జె కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో అంగరంగ వైభవంగా జరిగింది. సీనియర్ నిర్మాత శ్రీ ఆర్వీ రమణమూర్తి గారి ఆశయ సాధన అహర్నిశలు శ్రమిస్తున్న భువన రాయవరపు సారథ్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ప్రత్యేకంగా రియల్ హీరోస్ ని సత్కరించే ఎన్టీఆర్ దేశ్ రక్షక్ అవా ర్డులను త్రివిధ దళాలకు చెందిన సైనిక అధికారులకు అందజేశారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన సైనిక అధికారులకు పురస్కారాల ప్రధానం జరిగింది. మేజర్ జనరల్ ఎన్ ఎస్ రావు, మేజర్ భరత్, గ్రూప్ కెప్టెన్ పి ఆర్ ప్రసాద్, కెప్టెన్ టి ఎన్ సాయికుమార్‌లు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ దేశ రక్షక్ అవార్డులను విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే కళావేదిక సంస్థ అందిస్తున్న ఎన్టీఆర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులను సీనియర్ నిర్మాతలు శ్రీమతి ఎన్ఆర్ అనురాధ, చదలవాడ శ్రీనివాసరావులు అందుకున్నారు.

## 'బకాసుర రెస్టారెంట్' జాతీయం లిరికల్



పలు విజయవంతమైన చిత్రాలతో మంచి నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటి స్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడు దలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ అన్ని వర్గాల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నా అంగీ జాతీయం.. నీ లుంగీ జాతీయం' అంటూ కొనసాగే లిరికల్ వీడియోను విడుదల చేశారు.

## 'దండోరా'తో నటిగా ఎంట్రీ ఇస్తోన్న సింగర్ అదితి భావరాజు



లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌ను స్థాపించి తొలి చిత్రం 'కలర్ ఫోటో'తో అందరి దృష్టిని ఆకర్షించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని.. ఆ తర్వా త 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. మరోసారి ఆయన తన సక్సె స్‌ఫుల్ బ్యానర్‌పై నిర్మిస్తోన్న లేటెస్ట్ ఎగ్జయిటింగ్ మూవీ 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో రూపొందుతోన్న'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు కఠినమైన నిజాలను, సమాజంలో కొన సాగుతోన్న సామాజిక దుష్ప్రవర్త లను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తు న్నారు. ఇందులో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికారెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో మెప్పించ నున్నారు. ఇప్పుడు టాలెంటెడ్ సింగర్ అదితిభావరాజు నటిగా ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇస్తున్నారు. ఎన్నో చార్ట్ బస్టర్ సాంగ్స్‌ను ఆలపించిన అదితి.. 'దండోరా' చిత్రంలో నటనా ప్రతిభను ప్రదర్శించ నుంది. ఆమె ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు. 'దండోరా' మూవీ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాం తాల్లో పలు కీలక షెడ్యూల్స్‌ను పూర్తి చేశారు.

## 'పోలీస్ కంప్లెయింట్' నుంచి వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులకు దగ్గరైన నటి వరలక్ష్మి శరత్ కుమార్. బ్లాక్ బస్టర్ సినిమాలు చేసి స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్‌కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లె యింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో వరలక్ష్మి నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేసామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘ వ రెడ్డి, ఆదిపర్వం వంటి వినూత్న చిత్రా లను రూపొం దించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తు న్నారు. నవీన్ చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వి వేది, రవిశంకర్, ఆది త్య ఓం , అమిత్, దిల్ రమేష్, రాజశ్రీ నాయ ర్, సింగపూర్ బాల కృష్ణ, దుగ్గిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీహర్ష కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044